http://win10.io

# మైదుకూరు

# రాజకీయ ప్రస్థానం


(మొదటి భాగం)



- నందిరెడ్డి నాగశివారెడ్డి

## ప్రస్థానం

ఈ ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంతో మన రాష్ట్రానికి 57 ఏళ్లు గడిచాయి. 15 ఆగస్టు 2013తో దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 66ఏళ్లు గడిచాయి. ఆంధ్రప్రదేశ్ దినోత్సవ సందర్భంగా రాజకీయ వ్యవస్థను ఒకసారి పర్యావలోకించడం మనకు పరిపాటి. తప్పులు దిద్దుకొని, లోట్లుపాట్లను సరిచేసుకుని మరింత ముందుకు వెళ్లడానికి ఇది తోడ్పడుతుంది. ప్రభుత్వాలు వార్షిక ప్రణాళికలను, పంచవర్ష ప్రణాళికలను సమీక్షించుకుని దిశానిర్దేశం చేసుకొంటాయి. వివిధ సంస్థలు ఏదో ఒక రోజును ఎంచుకుని తమ సంస్థ కార్యకలాపాలను , జయాపజయాలను, లాభ నష్టాలను బేరీజు వేసుకుంటాయి. స్వాతంత్ర సమరయోధులు, అభివృద్ధికాముకులు స్వాతంత్ర దినోత్సవం ను ఒక మైలురాయిగా భావిస్తారు.ఉషస్సు అకాడమి కూడా ఈసందర్భంగా మన మైదుకూరు నియోజకవర్గ రాజకీయ ప్రస్థానంను ప్రత్యేకించి సంచికను విడుదల చేస్తోంది. స్వాతంత్రం తర్వాత మన నియోజకవర్గం వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించిందని నిస్సంశయంగా చెప్పవచ్చు. అయితే మనకున్న వనరులు, ప్రజల అవసరాలకు అనుగుణంగా మనం అభివృద్ధి సాధించామా? రాష్ట్రంలో ఇతర ప్రాంతాలతో పోల్చితే మన అభివృద్ధి ఎలా ఉంది అన్నది గీటురాయిగా ఉండాలి. రాజకీయ వ్యవస్థ ఆరంభంతో మన ప్రాంతంలో వచ్చిన మార్పు ఏమిటి? సామాజిక రంగాల్లో వచ్చిన మార్పు ఏమిటి? మెరుగైన సమాజ సాధనలో ప్రకృతి వనరులకు, మానవ వనరులను మన పాలకులు ఎలా ఉపయోగించగలిగారు. అత్యధిక మంది ఆధారపడిన వ్యవసాయరంగం, నీటిపారుదల రంగంల్లో మనవాళ్ల ప్రగతి ఎలా ఉంది? సాధించిన ప్రగతి గురించి.. వారి పరిపాలనా తీరు గురించి సమీక్షించడానికి ఈ సంచికలో ప్రయత్నించాం.



మన నియోజకవర్గంలో 1995 నందు మొట్టమొదటి సారిగా అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఇప్పటి వరకు 12 ధఫాలు శాసనసభ ఎన్నికలు జరిగాయి. 2014 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందే పంచాయతీ రాజ్ వ్యవస్థ కొనసాగింది. ప్రజాస్వామ్య భారతంలో తొలిదశ పాలనావ్యవస్థ పంచాయతీలే. గ్రామీణుల పాలన వ్యవహారాలను, వారి ప్రగతి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పన బాధ్యతల్ని నెరవేర్చాల్సిం ది నాటి అధ్యక్షులైన సర్పంచులే. దేశంలో ఏసభలోనూ నేరుగా ప్రజల చేత ఎన్నికైన ప్రజాప్రతినిధి సభానాయకుడిగా ఉండరు. మండల పరిషత్తు లోక్‌సభ వరకూ ప్రజల చేత ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఎంపిక చేసిన నేతే సభానాయకుడిగా వ్యవహరిస్తుంటారు. కానీ పంచాయతీకి నాయకత్వం వహించే సర్పంచి మాత్రం నేరుగా ప్రజలచేత ఎన్నికవుతారు. అందుకే ఈ పదవిలో ఉన్నవారు జవాబుదారీగా ఉండాలి. వీరికి రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన విధులు, నిధులు అధికారాలున్నాయి. వాటిని సక్రమంగా నెరవేర్చిన సర్పంచులు సఫలమై.. ఆగ్రామాభివృద్ధిలో కీలక పాత్రధారులుగా గ్రామస్థుల మన్ననలు పొందగలిగారు. అలాంటి సర్పంచుల భవిష్యత్తు రాజకీయ ప్రస్థానానికి పునాదిగా నిలుస్తుంది. గ్రామీణ వ్యవస్థ బలోపేతంకు పునాది అయినటువంటి సర్పంచిల జీవిత విశేషాలు, సేవాతత్పరత గురించి అక్షర రూపంలోకి తీసుకువచ్చే ప్రయత్నానికి అందదండలు ఇచ్చిన గ్రామ ప్రథమ పౌరులకు, మండలాధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు తదితర ప్రముఖులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఉషస్సు అకాడమి ఆధ్వర్యంలో 'మైదుకూరు రాజకీయ ప్రస్థానం' మొదటి సంచిక తీసుకువచ్చిన ప్రయత్నంలో ఏవైనా లోపాలు గానీ, లోట్లుపాట్లు గానీ ఉంటే మరో సంచికలో వాటిని సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తామనీ వినమ్రంగా విన్నవించుకుంటున్నాం.

నందిరెడ్డి నాగశివారెడ్డి

నందిరెడ్డి నాగశివారెడ్డి

# ఉషస్సు అకాడమి

www.mydukur.net

9010031213., 9010080280., 8099830003

## మండలాధ్యక్షురాలు

# డి.ఎల్. సుభద్రమ్మ



భర్త డీఎల్ రవీంద్రారెడ్డితో సుభద్రమ్మ



ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికైన మంత్రివర్యులు డీఎల్ రవీంద్రారెడ్డి సతీమణి సుభద్రమ్మ. 2006లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఖాజీపేట మేజర్ పంచాయతీ మహిళలకు రిజర్వు కావడంతో రాజకీయాల్లోకి సుభద్రమ్మ ప్రవేశం చేయాల్సి వచ్చింది. ఎమ్మెల్యే డీఎల్ సతీమణిగా ప్రజాసేవ కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత నిస్తున్న సుభద్రమ్మను పంచాయతీ ప్రజలు సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయాలని ఆహ్వానించారు. ఆమె ద్వారా అభివృద్ధిని ఆకాంక్షించారు. ప్రజాభీష్టం మేరకు సుభద్రమ్మను సర్పంచ్‌గా పోటీ చేసేందుకు డీఎల్ సమ్మతించారు. ప్రజలు ఏకపక్షంగా తీర్మానించి ఏకగ్రీవంగా సర్పంచ్ పదవిని కట్టబెట్టారు. ఆ అయిదేళ్ల కాలంలో సుభద్రమ్మ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఖాజీపేట బస్టాండ్‌లో కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారు. పంచాయతీ కార్యాలయ భవనం నిర్మించారు. పంచాయతీలో రోడ్ల సమస్య తీర్చారు. తాగునీటి సమస్య నుండి ప్రజలను గట్టెక్కించారు. డీఎల్ సహకారంతో పంచాయతీని ప్రగతిపథంలో నడిపించారు. 2006 స్థానిక సంస్థ ఎన్నికల్లో మండలాధ్యక్షపదవి సుభద్రమ్మనే వరించింది. ఏకగ్రీవంగా ఎంపీపీ పదవిని చేపట్టి అయిదేళ్లకాలంలో బృహత్తరమైన పనులు చేపట్టారు. తన భర్త డీఎల్ పేరుతో చారిట్రబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి ఎందరో పేదవిద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు ఆర్థిక సాయం చేశారు. పేద మహిళలకు సేవ చేశారు. ఆర్థికంగా చేయూత నందించారు. ప్రజలతో మమేకం అవుతూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ రాజకీయాల్లో మంచి పరిపాలకురాలుగా సుభద్రమ్మ గుర్తింపు పొందారు.తన భర్త గెలుపుకు అహర్నిశలు పాటుపడ్డారు. తను,తన భర్త చేసిన అభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరిస్తూ ఆరు పర్యాయాలు డీఎల్ గెలుపుకు శక్తి వంచన లేకుండా సుభద్రమ్మ కృషి చేశారు. తన తండ్రి కీ.శే కొప్పర్తి రామిరెడ్డి, సాలమ్మగార్ల జ్ఞాపకార్థం దేవాలయాల నిర్మాణంకు ఆర్థిక సాయం చేశారు. ప్రజోపకార్యములు చేపడుతున్నారు.





మండలాధ్యక్షురాలు హోదాలో



డీఎల్ సుభద్రమ్మ కుటుంబ సభ్యులు

పేరు: డి.ఎల్ సుభద్రమ్మ
తల్లిదండ్రులు: కొప్పర్తి రామిరెడ్డి,
సాలమ్మ
భర్త: డి.ఎల్. రవీంద్రారెడ్డి
( మంత్రి వర్యులు)
కుమార్తెలు: నిర్మల, శిరీష
గ్రామం: ఖాజీపేట
మండలం: ఖాజీపేట
పదవులు: సర్పంచ్ (2001-2006),
మండలాధ్యక్షురాలు (2006-2011)

## జడ్పీటీసీ

# అన్నలూరు త్రివేణి




పేరు: అన్నలూరు త్రివేణి
భర్త: చెన్నకేశవయ్య( పోలీసు హెడ్‌కానిస్టేబుల్)
పిల్లలు: కేథనరీస్, రోహిత్
గ్రామం: శివపురం దళితవాడ
మండలం: మైదుకూరు
పదవులు: జడ్పీటీసీ (2009-11)


త్రివేణి భర్త అన్నలూరు చెన్నకేశవయ్య గురించి ప్రధానంగా చెప్పుకోవాలి. వృత్తిరీత్యా పోలీసు. ఎమ్మెల్యే డీఎల్ రవీంద్రారెడ్డికి సెక్యూరిటీ పోలీసుగా పనిచేశారు. ఎన్నో ఏళ్లుగా వారి వెంటే నడిచారు. అంతకుముందు వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వద్ద పనిచేశారు. అలాగే, జగన్ చెల్లెలు షర్మిలకు గన్‌మెన్‌గా పనిచేశారు. వృత్తిపరంగానే కాకుండా రాజకీయంగా చెన్నకేశవులు అనుభవం సంపాదించారు. 2009లో మైదుకూరు జడ్పీటీసీ ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. మండలంలోని శివపురం హరిజనవాడ స్వంత గ్రామం కావడంతో జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో అన్నలూరు త్రివేణి( సతీమణి)కి పోటీ చేసే అవకాశం లభించింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం ను సంపాదించి పోటీ చేశారు. ప్రధాన ప్రతిపక్షపార్టీకి చెందిన అభ్యర్థి సైతం పోటీ నుండి విరమించుకుని త్రివేణి గెలుపుకు కృషి చేశారు. దీంతో ఎన్నిక త్రివేణికి ఏకపక్షంగా నిలిచింది. మూడేళ్లపాటు జడ్పీటీసీగా త్రివేణి కొనసాగింది. తమ నిధుల నుండి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. దళితవాడల్లో సీసీ రోడ్లు నిర్మాణంకు కృషి చేశారు.రూ. 1.5కోట్ల నిధులు ఆయా గ్రామాల్లోని సీసీ రోడ్లకు కేటాయించి అభివృద్ధికి దోహదపడ్డారు. రాజకీయంగా పురోగతి సాధించారు. త్రివేణి మరిది మైదుకూరు సిండికేట్ సహకార సంఘం డైరెక్టర్‌గా ఎన్నికయ్యారు. జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్‌గా అయిదేళ్లపాటు కొనసాగుతున్నారు.




కుటుంబ సభ్యులతో జడ్పీటీసీ త్రివేణి

# సర్పంచ్

# కొప్పర్తి రామిరెడ్డి




కీ.శే కొప్పర్తి రామిరెడ్డి, సాలమ్మ

పేరు: కొప్పర్తి రామిరెడ్డి
తల్లిదండ్రులు: సుబ్బిరెడ్డి, నారాయణమ్మ
చెల్లెలు: బాలసుబ్బమ్మ
భార్య: సాలమ్మ
కుమారులు: రామచంద్రారెడ్డి,
రామసుబ్బారెడ్డి, బాలసుబ్బారెడ్డి,
సురేంద్రరెడ్డి, వాసుదేవరెడ్డి,
చంద్రశేఖర్‌రెడ్డి, మహేష్‌రెడ్డి
కుమార్తెలు: వెంకటసుబ్బమ్మ,
రామలక్షుమ్మ,
డీఎల్ సుభద్రమ్మ
గ్రామం: శెట్టివారిపల్లె
మండలం: మైదుకూరు
మరణం: 20-08-1996
పదవులు: సర్పంచ్ (42 ఏళ్లు)
(1952నుండి 1995వరకు)

మంత్రి పర్యులు డీఎల్ రవీంద్రారెడ్డికి స్వయాన మామ కొప్పర్తి రామిరెడ్డి . రామిరెడ్డి సుదీర్ఘ రాజకీయం కొనసాగించారు. రామిరెడ్డి తండ్రి సుబ్బిరెడ్డి సర్పంచ్‌గా పనిచేశారు. తండ్రి మరణానంతరం రామిరెడ్డి పం చాయతీ సర్పంచ్‌గా విధులు నిర్వర్తించారు. తండ్రి మరణానంతరం రామిరెడ్డి పం చాయతీ సర్పంచ్‌గా విధులు నిర్వర్తించారు. 1952 నుండి 1995వరకు 42ఏళ్లు శెట్టివారిపల్లె పం చాయతీ సర్పంచ్‌గా పనిచేశారు. ప్రతి ఎన్నికల్లో ఏకగ్రీవంగా రామిరెడ్డికి పం చాయతీ ప్రజలు సర్పం చ్ పదవి కట్టబెట్టారు. మైదుకూరు నియోజకవర్గంకు రెండు పర్యాయాలు శాసనసభ్యుడిగా పనిచేసిన శెట్టిపల్లె పెద్ద నాగిరెడ్డి సన్నిహితంగా రామిరెడ్డి మెలిగారు. మొదట శెట్టివారిపల్లె, యల్లంపల్లె పం చాయతీలు కలిపి ఒకే పంచాయతీ పరిధిలో ఉండేవి. ఆకాలంలోనే రామిరెడ్డి సర్పంచ్‌గా పాలన సాగిం చారు. ప్రజాశ్రేయస్సే పరమావధిగా.. నీతి, నిజాయితీతో కూడిన పాలన అందించారు. పరిపాలన పరంగా పలుపురు జిల్లా కలెక్టర్లచే రామిరెడ్డి అభి నందనలు అం దుకున్నారు. ఏకఛత్రాధిపత్యంగా రామిరెడ్డి కుటుంబం రాజకీయాలు కొనసాగించింది. 1978లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో డీఎల్ రవీంద్రారెడ్డి(రామిరెడ్డి అల్లుడు) స్వతంత్ర్య అభ్యర్థిగా గెలుపొం దారంటే రామిరెడ్డి అండదండలే. రామిరెడ్డి సహకారంతో డీఎల్ రాజకీయంగా ఉన్నతస్థానంకు ఎదిగారు. రవీంద్రారెడ్డి నామినేషన్‌ను బలపరిచే సంస్కృతి రామిరెడ్డి చేతుల మీదుగానే జరిగేది. రామిరెడ్డి మొదటి కుమారుడు రామచంద్రారెడ్డి సర్పంచ్‌గా (2001-06), మనమళ్లు కొప్పర్తి మధుసూదన్‌రెడ్డి (మండలాధ్యక్షుడు), కే నారాయణరెడ్డి (ఎంపీటీసీ), మహేశ్వరరెడ్డి(ఎంపీటీసీ)గా పనిచేశారు. రామిరెడ్డి మూడవ కూతురు డీఎల్‌సుభద్రమ్మ ఖాజీపేట మండలాధ్యక్షురాలుగా, సర్పం చ్‌గా పనిచేశారు. తరతరాలుగా రామిరెడ్డి కుటుంబం ఆర్థికంగా బలమైనది. 1996 ఆగస్టు 20న రామిరెడ్డి మరణించినప్పటికీ వారి సేవాతత్పరత ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసింది.

రాజకీయ భవిష్యం ఇచ్చిన కొప్పర్తి రామిరెడ్డి జ్ఞాపకార్థం వారి అల్లుడు మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి, కూతరు డీఎల్ సుభద్రమ్మ, కుమారులు, మనమళ్లు పలు ప్రజాసేవ కార్యక్రమాలు చేపడుతున్నారు. 'కేఆర్ఆర్' స్మారక కళ్యాణ మండపం, బస్‌షెల్టర్, ఆడి టోరియం, దేవాలయాలు తదితర సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.

## కొప్పర్తి రామిరెడ్డి జ్ఞాపకార్థం 'ప్రజాసేవ'





మండల కార్యాలయ కాంప్లెక్స్‌లో నిర్మించిన కేఆర్ఆర్ సభావేదిక

ttp://win10.io

## జడ్పీటీసీ

# బి.పి. పెద్దిరెడ్డి



బి.పి పెద్దిరెడ్డి, సతీమణి రమణమ్మ

పెద్దిరెడ్డి పేరుకు తగినట్టుగానే హోదాలోనూ, రాజకీయంగానూ పెద్దరెడ్డిగానే చెలామణీ అయ్యారు. తన తండ్రి వెంకటసుబ్బయ్య స్వాతంత్రం అనంతరం 1950-53 మధ్యకాలంలో మైదుకూరు పంచాయతీ సర్పంచ్‌గా పనిచేశారు. తండ్రి రాజకీయ వారసత్వంను పెద్దిరెడ్డి తీసుకున్నారు. విద్యార్థి దశ నుండే సోషలిస్టు భావాలు కల్గిన పెద్దిరెడ్డి 1957లో రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఇందిరాగాంధీ హయాంలో 12ఏళ్లు, 1963-67 మధ్య నాలుగేళ్లు కలిపి 16ఏళ్లు మైదుకూరు సర్పంచ్‌గా పనిచేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 1996-2000 మధ్యకాలంలో జడ్పీటీసీగా పనిచేశారు. రఘురామిరెడ్డి, డీఎల్ రవీంద్రారెడ్డికి రాజకీయంగా అండగా నిలిచారు. తెలుగుదేశం పార్టీకి పెద్దిరెడ్డి కుటుంబం ప్రాధాన్యత నిచ్చింది. తమ సామాజిక వర్గంతోపాటు, అన్ని వర్గాలకు పెద్దాయనగా తమ రాజకీయ జీవితంను పెద్దిరెడ్డి గడిపారు. మండలంలో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. ప్రతి గ్రామంలో పెద్దిరెడ్డికి ప్రత్యేక వర్గం ఉంది.

### కుటుంబ రాజకీయ ప్రస్థానం:

1950 నుండి2006వరకు 56ఏళ్ల రాజకీయంలో దాదాపు 27ఏళ్ల పాటు రాజకీయ అధికారం పెద్దిరెడ్డికుటుంబానికి దక్కింది. వెంకటసుబ్బయ్య, పెద్దిరెడ్డి, మనోహరెడ్డిలు మైదుకూరు సర్పంచ్‌లుగా పనిచేశారు. పెద్దిరెడ్డి, వారి రెండవ కుమారుడు దీపక్‌రెడ్డి, కోడలు లక్ష్మిదేవిలు 10ఏళ్ల పాటు జడ్పీటీసీ పదవి చేపట్టారు.

### రాజకీయంలో ప్రత్యేక స్థానం :


పెద్దిరెడ్డి రాజకీయం ప్రత్యేక తరహాలో సాగేది. అన్ని రాజకీయ పార్టీల నాయకులు పెద్దిరెడ్డి పట్ల ప్రత్యేక అభిమానం చూపేవారు. పేదలు, అన్ని వర్గాల ప్రజలు న్యాయం కోసం పెద్దిరెడ్డిని ఆశ్రయించేవారు. బలిజ సామాజిక వర్గంకు చెందినప్పటికీ అన్ని వర్గాల్లో తమకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. పెద్దిరెడ్డి దగ్గరకు వెళ్లితే న్యాయం జరుగుతుందనే భావన ప్రజల్లో ఉండిపోయింది. మాట ఇస్తే తప్పదనే భావన ఉండేది. తన జీవితంలో సేవకే ప్రాధాన్యత నిచ్చారు.




పేరు: భూమిరెడ్డి పెద్దిరెడ్డిగారి పెద్దిరెడ్డి
తల్లిదండ్రులు: పెద్ద వెంకటసుబ్బయ్య, పెద్ద గురమ్మ
భార్య: రమణమ్మ
కుమారులు: మనోహర్‌రెడ్డి( సర్పంచ్), దీపక్‌రెడ్డి (జడ్పీటీసీ), సుధాకర్‌రెడ్డి శ్రీధర్‌రెడ్డి,
వెంకటప్రతాప్‌రెడ్డి
కుమార్తె: సుగుణ
గ్రామం: మైదుకూరు
మండలం: మైదుకూరు
పదవులు: సర్పంచ్(రెండు దఫాలు),
జడ్పీటీసీ(1996-2000)
మరణం: 05-08-20010

మండలాధ్యక్షుడు

# కందనూరు పుల్లయ్య



కందనూరు పుల్లయ్య
మండలాధ్యక్షుడు



కందనూరు వెంగమ్మ
సర్పంచ్, మైదుకూరు.

కందనూరు పుల్లయ్య రాజకీయంగా ఉన్నత పదవులు పొందారు. అనతికాలంలోనే పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి మండలాధ్యక్షుడు పదవి వరకు ఎదిగారు. మండలంలోనూ, నియోజకవర్గంలోనూ తమ పేరును ఇనుమడింపు చేసుకున్నారు. ప్రజలచే ప్రశంసలందుకున్నారు.

1981లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అనూహ్యంగా రాజకీయ జీవితం ప్రారంభించి అందరి అంచనాలను తల్లకిందులు చేస్తూ ఏకపక్ష విజయం సాధించారు. 1981నుండి 1987వరకు పంచాయతీ సర్పంచ్‌గా కొనసాగారు. 1987లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలాధ్యక్షుడిగా ప్రత్యక్ష ఎన్నికలకు సిద్ధపడ్డారు. ఆ ఎన్నికల్లోనూ పుల్లయ్యకు విజయం వరించింది. మొదటి మండలాధ్యక్షుడిగా అయిదేళ్లు మైదుకూరు మండలంకు పనిచేశారు. 1995-2000 మధ్య కాలంలో మైదుకూరు రైతు సేవా సహకార సంఘ ఛైర్మన్‌గా పుల్లయ్య పనిచేశారు. ఏకగ్రీవంగా పుల్లయ్యకు మండల రైతాంగం ఛైర్మన్ పదవిని అప్పగించింది. 1995లో పంచాయతీ సర్పంచ్ పదవి బీసీకి రిజర్వేషన్ కావడంతో బీసీ వర్గానికి చెందిన ఎల్లయ్యను ఎన్నికల్లో పోటీచేయించి సర్పంచ్ పదవిని పుల్లయ్య హస్తగతం చేసుకున్నారు. అయిదేళ్లకాలంలో ఎల్లయ్యను పుల్లయ్యగారి ఎల్లయ్యగా పిలువబడ్డారంటే పుల్లయ్య రాజకీయ చతురతకు అద్దం పడుతోంది.

పేరు: కందనూరు పుల్లయ్య
తల్లిదండ్రులు: సుబ్బన్న, వెంకటమ్మ
భార్య: వెంగమ్మ (సర్పంచ్)
కుమారులు: కేవిఎస్ఆర్ గోపి
(లెఫ్టినెంట్ కల్నల్),
కేవీ శశికాంత్( సాఫ్ట్‌వేర్ ఇంజనీర్)
కుమార్తెలు: బిఎస్ పార్వతి, సుగవాసి
పుష్పలత, డాక్టర్ ఎం.పద్మజ, శైలజా
కుమారి, ప్రతిభాభారతి
పంచాయతీ: మైదుకూరు
మండలం: మైదుకూరు
పదవులు: సర్పంచ్(1981-87),
మండలాధ్యక్షుడు(1987-92),
మైదుకూరు సిండికేట్ రైతు సేవా
సహకార సంఘం ఛైర్మన్

## సర్పంచ్‌గా పుల్లయ్య సతీమణి వెంగమ్మ

2006లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పుల్లయ్య తన సతీమణి వెంగమ్మను ఎన్నికల బరిలో నిలిపి సర్పంచ్ పదవిని హస్తగతం చేసుకున్నారు. పుల్లయ్య తన రాజకీయ జీవితంలో 25ఏళ్లు అధికారం పొందగలిగారు. తమ అధికారంలో పంచాయతీలోనూ, మండలంలోనూ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ప్రజల్లో శాశ్వతంగా ఉండిపోయారు.



మండలాధ్యక్షుడు కందనూరు పుల్లయ్య కుటుంబసభ్యులు




మైదుకూరు మేజర్ పంచాయతీ సర్పంచ్‌గా
పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న కందనూరు వెంగమ్మ



మండలాధ్యక్షుడు కందనూరు పుల్లయ్య విజయోత్సవ సభ

# పోచంరెడ్డి తిరుమలరెడ్డి



కీ.శే పోచంరెడ్డి తిరుమలరెడ్డి
మండలాధ్యక్షుడు

పోచంరెడ్డి తిరుమలరెడ్డిది రాజకీయ నేపథ్యం కల్గిన కుటుంబం. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబంతో బంధుత్వం కల్గిన కుటుంబం. మండలంలోనే అతి పెద్ద పంచాయతీ సోమిరెడ్డిపల్లె. ఈ పంచాయతీలో 18ఏళ్లు తిరుమలరెడ్డి సర్పంచ్‌గా పనిచేశారు. ప్రజాభిమానంలో తమకు ఎదురులేదని నిరూపించుకున్నారు. నాలుగేళ్లు మండలాధ్యక్షుడిగా పనిచేశారు. పేదల అభ్యున్నతికి పాటుపడ్డారు. పేదల మనిషిగా గుర్తింపబడ్డారు. 2013 పంచాయతీ ఎన్నికల్లో తిరుమలరెడ్డి పట్ల తమకున్న అభిమానం ఏంటో తెలియజెప్పారు. మదిరెడ్డిపల్లె హరిజనవాడకు అగ్నిప్రమాదం సంభవించినప్పుడు తమ దాతృత్వంను తిరుమలరెడ్డి చాటుకున్నారు. తమ స్వంత భూమిని పేదలకు ఇచ్చి గ్రామం ఏర్పాటుకు నాందిపలికారు. అనేక పేద కుటుంబాలు వారి అండతో జీవనం సాగించాయి. విద్య, తాగునీటి తదితర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపారు. మొదటి కుమారుడు సుధాకర్‌రెడ్డి రెడ్డిల్యాబ్ మేనేజరుగా పనిచేస్తున్నారు. రెండవ కుమారుడు సుదర్శన్‌రెడ్డి రాజకీయాల్లో ఉంటున్నారు. మూడవ కుమారుడు రామచంద్రారెడ్డి ఐబీఎంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్నారు.

## తిరుమలరెడ్డి సతీమణి శ్రీదేవమ్మ సర్పంచ్‌గా ఎన్నిక:

తిరుమలరెడ్డి సతీమణి శ్రీదేవమ్మ 2013 సర్పంచ్ ఎన్నికల్లో సోమిరెడ్డిపల్లె సర్పంచ్‌గా ఘన విజయం సాధించారు. ప్రజలు శ్రీదేవమ్మకే సర్పంచ్ పదవి కట్టబెట్టి తమ అభిమానం చూపెట్టారు. తల్లి గెలుపుకు సుదర్శన్‌రెడ్డి కీలకపాత్ర పోషించారు. అన్ని తానై తల్లిని గెలిపించుకుని రాజకీయంగా తమకు ఎదురులేదని నిరూపించుకున్నారు.



సర్పంచ్
పోచంరెడ్డి శ్రీదేవమ్మ

పేరు: పోచంరెడ్డి తిరుమలరెడ్డి
తల్లిదండ్రులు: గోవిందురెడ్డి, సోమమ్మ
భార్య: శ్రీదేవమ్మ( సర్పంచ్)
కుమారులు: సుధాకర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి,
రామచంద్రారెడ్డి
కుమార్తెలు: పద్మజ
గ్రామం: సోమిరెడ్డిపల్లె
మండలం: సోమిరెడ్డిపల్లె
పదవులు: సర్పంచ్( 18ఏళ్లు),
మండలాధ్యక్షుడు



తిరుమలరెడ్డి కుమారుడు సుదర్శన్‌రెడ్డి

ttp://win10.io



# ద్వార్శల గురివిరెడ్డి



ద్వార్శల గురివిరెడ్డి తమ రాజకీయ చతురతతో ఉన్నత పదవులు సాధించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా 15 ఏళ్లు పనిచేయడంతోపాటు, మండలాధ్యక్షుడుగా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించారు. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డితో మంచి సంబంధాలు ఉండేవి. వారి సహకారంతో రాజకీయంగా ఎదిగారు. లక్ష్మిపేట గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా 1982, 1987, 1997లో మూడు దఫాలుగా పనిచేశారు. 15 ఏళ్ల సర్పంచ్‌కాలంలో అయిదేళ్లు ఏకగ్రీవ సర్పంచ్‌గా పనిచేశారు. చాపాడు మండలం ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో ఉండటంతో రాజకీయ సత్సంబంధాలను వరదరాజులరెడ్డితో గురివిరెడ్డి కొనసాగించారు. అత్యంత సన్నిహితుడుగా మెలిగారు. మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి దగ్గర బంధువు. డీఎల్ సహకారంతో సర్పంచ్, మండలాధ్యక్షపదవిని పొందగలిగారు. 2006 స్థానిక సంస్థ ఎన్నికల్లో లక్ష్మిపేట ఎంపీటీసీగా గెలుపొంది, మండలాధ్యక్ష పదవిని సొంతం చేసుకున్నారు. అయిదేళ్లు మండలాధ్యక్షుడిగా కొనసాగారు. ప్రజలతో సత్సంబంధాలు పెంచుకున్నారు. మండల స్థాయిలో మంచి నాయకుడుగా గుర్తింపు పొందారు. 2009లో జరిగిన నియోజకవర్గ పునర్విభజనలో చాపాడు మండలం మైదుకూరు నియోజకవర్గ పరిధిలోకి వచ్చేసింది. మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డితో మరింత సఖ్యత పెరిగింది. నియోకవర్గ ఇన్‌చార్జ్‌గా కొనసాగారు. అధికారులకు, ప్రజలకు మంచి వారధిగా పనిచేస్తూ అందరి హృదయాలను ఆకట్టుకున్నారు. పంచాయతీ సర్పంచ్‌గా వీరప్రతాప్, నారాయణరెడ్డి విజయంలో గురివిరెడ్డి కీలకపాత్ర పోషించారు.

## ప్రజాసేవలో..

సర్పంచ్‌గా 15ఏళ్లు సుదీర్ఘంగా గురివిరెడ్డి పనిచేసి పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దారు. పంచాయతీలోని పల్లెల్లో సీసీరోడ్లు, తాగునీటి సౌకర్యం, విద్యాభివృద్ధికి భవనాల నిర్మాణం చేపట్టారు. మండలాధ్యక్ష హోదాలో ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్యే డీఎల్ రవీంద్రారెడ్డి సహకారంతో కుచ్చుపాప- రాజుపాలెం, నరాపురం- ఎదురూరు గ్రామాలకు రాకపోకలు జరిగే విధంగా కుందూ నదిపై రూ.8.5 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. లక్ష్మిపేట గ్రామం వద్ద రూ.కోటి నిధులతో 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్, కస్తూరిబా గురుకుల పాఠశాల, రూ.3కోట్లు వెచ్చించి మంచినీటి పథకాల నిర్మాణం, ఆర్‌డబ్ల్యుఎస్ కింద 5కోట్లతో రోడ్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. లక్ష్మిపేట గ్రామంలో ప్రజల సహకారంతో రూ.30లక్షలు వెచ్చించి సాయినాథుడి మందిరం ఏర్పాటు చేయించారు. తమ పదవీకాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజాభిమానం చూరగొన్నారు.

పేరు: ద్వార్శల గురివిరెడ్డి
తల్లిదండ్రులు: గురివిరెడ్డి, సుబ్బమ్మ
భార్య: ఓబుళమ్మ
కుమార్తెలు: గురులత, ప్రసన్న, రాధా, సుసుమ, తేజ
గ్రామం: లక్ష్మిపేట
మండలం: చాపాడు
పదవులు: మండలాధ్యక్షుడు (2006-11), సర్పంచ్( 1982-92), (1997-2002), కాంగ్రెస్ పార్టీ మండల కమిటి అధ్యక్షుడు, ఆర్టీసీ ఎస్‌ఎంయు యూనియన్ నాయకులు,



మండలాధ్యక్షుడు గురివిరెడ్డి కుటుంబం

ttp://win10.io





# కొప్పర్తి మధుసూదన్‌రెడ్డి



డీఎల్ రవీంద్రారెడ్డికి స్వయానా మేనల్లుడు మధుసూదన్‌రెడ్డి. రెడ్డి రామసుబ్బారెడ్డి మొదటి కుమారుడు. **1978** శాసనసభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా డీఎల్ రవీంద్రారెడ్డి పోటీ చేసినప్పటి నుండి రెడ్డి కుటుంబం రాజకీయంగా అండగా నిలుస్తోంది. మండలంలో రాజకీయంగా కీలకంగా వ్యవహరించింది. కొప్పర్తి మధుసూదన్‌రెడ్డి ఎమ్మెల్యే డీఎల్ రవీంద్రారెడ్డి సహకారంతో **2006** స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలాధ్యక్ష పదవికి పోటీ చేశారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరిగిన ఎన్నికల్లో ప్రజాభిమానం చూరగొని మండలాధ్యక్ష పదవిని చేజిక్కించుకుని మండలంలో చరిత్ర సృష్టించారు. అయిదేళ్ల కాలంలో ప్రజాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.

## మండల కాంప్లెక్స్ నిర్మించిన ఘనత వీరిదే

**1985**లో మండల వ్యవస్థ ఏర్పడినప్పటికీ **2006**వరకు మండల కార్యాలయ కాంప్లెక్స్ ప్రక్రియ లేదు. ప్రభుత్వ కార్యాలయాలన్నీ అద్దెభవనాల్లోనే నడుస్తుండేవి. కార్యాలయాల నిర్మాణానికి కేటాయించిన స్థలం ఆక్రమణకు గురైంది. ఆక్రమణల తొలగింపుకు ఏ నాయకుడు సాహసించలేకపోయాడు. తన పదవీకాలంలో ఆక్రమణలు తొలగించి ఆ స్థలంలో మండల, రెవిన్యూ తదితర కార్యాలయాల నిర్మాణానికి పునాది వేశారు. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సహకారంతో భవనాల నిర్మాణానికి కృషి చేశారు. ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం పొందగలిగారు. మండల కార్యాలయ కాంప్లెక్స్ నిర్మించిన ఘనత మధుసూదన్‌రెడ్డిదే.

## ఆదర్శంగా డ్రైనేజీ కాలువ:

తన పదవీకాలంలో పట్టణంలో సరికొత్త డ్రైనేజీ కాలువ నిర్మాణంకు మధుసూదన్‌రెడ్డి చేసిన కృషి ప్రశంసనీయం. మండల కాంప్లెక్స్ ప్రాంతం మీదుగా వెళ్తున్న మురికి కాలువను ఆదర్శంగా తీర్చిదిద్దారు. తన పక్కా ప్రణాళికతో సరికొత్తగా డ్రైనేజిని తీర్చిదిద్దారు. ఉపాధి హామీ పథకం కింద జిల్లా కలెక్టర్ కృష్ణబాబు సహకారంతో రూ.కోటికి పైగా నిధులు ఖర్చు చేసి డ్రైనేజీని ఆధునీకరించి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. జీవీసత్రం నుండి నారాయణమఠం మీదుగా బ్రహ్మంగారి మఠం వెళ్లే రోడ్డు బ్రహ్మసాగర్ నిర్మాణంతో ముంపుకు గురైంది. ఈప్రాంత ప్రజల సౌకర్యార్థం చిట్టమాసుపల్లె మీదుగా వనిపెంట, జీవీసత్రంల నుండి బి.మఠంకు ప్రత్యేక రోడ్డు నిర్మాణంలో వీరి కృషి ప్రశంసనీయం. అయిదేళ్ల కాలంలో మండలంలో శాశ్వితమైన అభివృద్ధి పనులు చేశారు. విద్యకు ఎంతో ప్రాధాన్యత నిచ్చారు.

## కేఆర్‌ఆర్ ఆడిటోరియం

మండల కార్యాలయ కాంప్లెక్స్ ఆవరణంలో ఆడిటోరియంను కీ.శే కొప్పర్తి రామిరెడ్డి ( నాయన నాయన) పేరుతో ఉచితంగా నిర్మించారు. సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు ఈ ఆడిటోరియం ఎంతో దోహదపడుతోంది. అలాగే, కాంప్లెక్స్ ఎదుట బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేఆర్‌ఆర్ పేరుతో బస్‌షెల్టర్ నిర్మించడంతో ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటోంది.

పేరు: కొప్పర్తి మధుసూదన్‌రెడ్డి
తల్లిదండ్రులు: రామసుబ్బారెడ్డి (వీఏవో), సరోజమ్మ
తమ్ముళ్లు: పురుషోత్తంరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి
చెల్లెలు: ధనుంజయ
భార్య: వసుంధర
కుమార్తెలు: భావనారెడ్డి, రాగప్రియ
గ్రామం: శెట్టివారిపల్లె
మండలం: మైదుకూరు
పదవులు: మండలాధ్యక్షుడు (2006-2011)





వైఎస్‌తో మధుసూదన్‌రెడ్డి

ttp://win10.io

ఉప మండలాధ్యక్షుడు

# సంగన లక్ష్మీనారాయణ రెడ్డి



ప్రొద్దుటూరు శాసనసభ్యుడు చంద్రన్నకు ప్రియ శిష్యుడు సంగన లక్ష్మీనారాయణరెడ్డి (లక్ష్మణుడు). డీఎల్ రవీంద్రారెడ్డికి విధేయుడిగా కొనసాగారు. 1978 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎల్ రవీంద్రారెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరిచిన వ్యక్తి లక్ష్మిరెడ్డి. నియోజకవర్గ స్థాయిలోనే చల్లబసాయపల్లె లక్ష్మిరెడ్డిగా పేరు ప్రతిష్టలు పొందారు. తన రాజకీయ జీవితంలో రెండు పర్యాయాలు చల్లబసాయపల్లె సర్పంచ్‌గా పనిచేశారు. ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. 15ఏళ్ల పంచాయతీని పాలించారు. మండల ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. ప్రొద్దుటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. పంచాయతీలో అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రజాభిమానం సంగన కుటుంబానికి పంచాయతీలో ఉండిపోయింది. తన పెద్ద కుమారుడు సంగన హరిహరనాథరెడ్డి సర్పంచ్‌గా ఎన్నికయ్యాడు. లక్ష్మిరెడ్డి భార్య రామ నారాయణమ్మకు పంచాయతీ ప్రజలు ఏకగ్రీవంగా సర్పంచ్ పదవిని కట్టబెట్టారు. పంచాయతీలో 25ఏళ్లపాటు లక్ష్మిరెడ్డి కుటుంబమే సర్పంచ్ పదవిలో కొనసాగింది.

## ప్రజాసేవలో:

పంచాయతీలో అనేక అభివృద్ధి పనులు తమ పదవీకాలాల్లో చేపట్టారు. ప్రధానంగా చల్లబసాయపల్లెలో జడ్పీహైస్కూల్ నెలకొల్పడం వెనుక లక్ష్మిరెడ్డి కృషి ఎంతో ఉంది. పంచాయతీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, తెలుగుగంగ ప్రాజెక్టు వరకు సీసీ రోడ్డు నిర్మాణం, గుడిపాడు-చల్లబసాయపల్లెకు తారురోడ్డు వేయించారు. అనేక సమస్యలకు పరిష్కారం



హరిహరనాథరెడ్డి
సర్పంచ్

పేరు: సంగన లక్ష్మీనారాయణరెడ్డి
తల్లిదండ్రులు: చిన్నయ్యరెడ్డి (పీపీవో), లక్షుమ్మ
భార్య: రామ నారాయణమ్మ (సర్పంచ్)
కుమారులు: హరిహరనాథరెడ్డి ( సర్పంచ్), కిశోర్‌రెడ్డి
కుమార్తె: దేవకీదేవి
గ్రామం: చల్లబసాయపల్లె
పంచాయతీ: చల్లబసాయపల్లె
మండలం: దువ్వూరు
పదవులు: సర్పంచ్ (రెండు దఫాలు), మండల ఉపాధ్యక్షుడు, ప్రొద్దుటూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ ఉపాధ్యక్షుడు.




మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డితో
హరిహరనాథరెడ్డి



సంగన కుటుంబం

మైదుకూరు రాజకీయ ప్రస్థానం

# ఇరగంరెడ్డి గోవిందురెడ్డి



డీఎల్ రవీంద్రారెడ్డికి దగ్గర బంధువు గోవిందరెడ్డి(బావమరిది). 2001 సంవత్సరంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గోవిందరెడ్డిని జడ్పీటీసీ సభ్యునిగా పోటీ చేయించి డీఎల్ రాజకీయ రంగ ప్రవేశం చేయించారు. ఆ ఎన్నికల్లో గోవిందరెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించారు. అయిదేళ్ల జడ్పీటీసీగా పనిచేసి రూ. కోట్ల నిధులు మండలంకు తెప్పించారు. తమ కోటా నిధులతో మండలంలో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. 2003లో కేసీ కెనాల్ ఆయకట్టులో నెలకొన్న కరువు పరిస్థితుల్లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంపై ఆందోళన చేపట్టడంతో గోవిందరెడ్డి పాత్ర కీలకం. కేసీ కెనాల్‌కు సాగునీరు విడుదలలో ప్రభుత్వ వివక్షతను ఎండగడుతూ పలు ఉద్యమాలకు నాయకత్వం వహించారు. డీఎల్ నిర్వహించిన కేసీ ఉద్యమంకు బాసటగా నిలిచారు. రాజకీయంగా కొత్త అనుభవం అయినప్పటికీ పాలన విషయంలో తమ పంథాను కొనసాగించారు. డీఎల్ సహకారంతో మండలంలో పేరు ప్రతిష్టలను పొందగలిగారు. రాజకీయంగా డీఎల్‌కు అండగా నిలిచారు. తమ ఉపన్యాసాలతో ప్రజలను ఆకట్టుకోవడంలో గోవిందరెడ్డి కృతకృత్యులయ్యారు. 2004,2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో డీఎల్ గెలుపుకు తమ సహకారం అందించారు. మండలంలో తమకంటూ ప్రత్యేకత నింపుకున్నారు. ప్రజలచే గుర్తింపబడి నాయకత్వం లక్షణాలు పొందగలిగారు.



డీఎల్‌తో గోవిందురెడ్డి

పేరు: ఇరగంరెడ్డి గోవిందురెడ్డి
తల్లిదండ్రులు: వీరారెడ్డి, చెన్నమ్మ
అన్నదమ్ములు: బ్రహ్మేశ్వరరెడ్డి,
బ్రహ్మానందరెడ్డి
అక్కాచెల్లెలు: నాగేశ్వరమ్మ,
గోవిందమ్మ
భార్య: సంగీతమ్మ
కుమారులు: సాత్విక్‌రెడ్డి, విశ్వాస్‌రెడ్డి
గ్రామం: మల్లాయపల్లి
మండలం: ఖాజీపేట
పదవులు: జిల్లా ప్రాదేశిక
సభ్యులు(2000-2005)





డీఎల్ విజయోత్సవ సభలో గోవిందురెడ్డి

# ఇరగంరెడ్డి విజయ గోపాల్‌రెడ్డి




ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్యే డీఎల్ రవీంద్రారెడ్డి అండదండలతో, తన తండ్రి ఇరగంరెడ్డి తిరుపాలురెడ్డి మార్గదర్శకంతో విజయగోపాల్‌రెడ్డి రాజకీయ రంగ ప్రవేశం చేశారు. ఇరగంరెడ్డి కుటుంబానికి మండలంలో ఓ ప్రత్యేకత ఉంది. గోపాల్‌రెడ్డి రాజకీయంగా ఎదిగేందుకు ఇది దోహదపడింది. రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తూనే.. విద్యాపరంగా అభివృద్ధికి తమవంతు సహకారం అందించారు. కస్తూరిబా పాఠశాల నిర్మాణంకు 5 ఎకరాల స్థలంను ఉచితంగా అందజేసి విద్యాభివృద్ధికి పాటుపడ్డారు. ఐటీఆర్ చారిట్రబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు సహకారం అందిస్తున్నారు. మండల పరిపాలన బీసీ వర్గాలు చేతిలో ఉన్నప్పటికీ **2001-2006** వరకు మండల అభివృద్ధికి కీలకంగా వ్యవహరించారు. **2006**లో జరిగిన ఎన్నికల్లో ఎంపీటీసీ విజయం సాధించి.. ఉపమండలాధ్యక్ష పదవి చేపట్టారు. మండలాధ్యక్షురాలు పదవికి రాజీనామా చేయడంతో గోపాల్‌రెడ్డి ఆపదవిలో ఇన్‌చార్జ్‌గా కొనసాగారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి హాయంలో మండలంలో శాశ్వతమైన పలు అభివృద్ధిపనులు చేపట్టారు. రాజశేఖర్‌రెడ్డి కుటుంబంతో ఉన్న బంధుత్వం కారణంగా రాజకీయంగా జిల్లా వ్యాప్తంగా గోపాల్‌రెడ్డి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నారు. ఆది నుండి గోపాల్‌రెడ్డి కుటుంబం రాజకీయ నేపథ్యం కల్గినది. జర్నలిజం పట్ల ఆసక్తి ఉంది. న్యాయం, చట్టం పట్ల ప్రత్యేక అవగాహన ఉంది. రాజకీయాలతోపాటు.. ప్రజాసేవ కార్యక్రమాలను కొనసాగిస్తూ నియోజకవర్గ స్థాయిలో తమకంటూ ప్రత్యేకతను సంతరించుకున్నారు. రాజకీయ పరిణితి కల్గిన గోపాల్‌రెడ్డి డీసీసీబీ ఛైర్మన్‌గా తన తండ్రి తిరుపాలురెడ్డి విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విధేయుడిగా పనిచేస్తున్నారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. కేసీ కెనాల్‌కు సాగునీటి కోసం పార్టీ చేపట్టిన పాదయాత్ర, రైతు సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి రైతుల అభిమానం పొందగలిగారు.

పేరు : ఇరగంరెడ్డి విజయ
గోపాల్‌రెడ్డి
పుట్టిన తేది: 18-12-1976
విద్యార్హతలు: ఎంసీఏ, జర్నలిజం, లా
తల్లిదండ్రులు: ఇరగంరెడ్డి
తిరుపేలురెడ్డి(డీసీసీబీ ఛైర్మన్), వీరమ్మ
అన్నదమ్ములు: విశ్వేశ్వరరెడ్డి,
శ్రీనివాసులురెడ్డి
భార్య: భారతి
కుమారుడు: రాజేశ్వరరెడ్డి
కుమార్తె: హర్షిణి
గ్రామం: పుల్లారెడ్డి పేట
మండలం: దువ్వూరు
పదవులు: మండలాధ్యక్షుడు (2006-11)



వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో..



మండల సమావేశంలో..



విద్యకు చేయూత..



కేసీ కాంతిలాల్ దండేతో..



వైఎస్, తండ్రి తిరుపేలరెడ్డితో..

# ఉపమండలాధ్యక్షుడు

# మూలె చెన్నక్రిష్ణారెడ్డి



చెన్నక్రిష్ణారెడ్డి
ఉప మండలాధ్యక్షుడు

మూలె చెన్నక్రిష్ణారెడ్డి రాజకీయ భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతో ఆరంభమైంది. మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డికి బంధువు కావడంతో తర్వాత కాలంలో వారి వర్గీయుడుగా కొనసాగారు. మండలాధ్యక్షుడు కందనూరు పుల్లయ్య పదవీకాలంలో చెన్నక్రిష్ణారెడ్డి ఉపమండలాధ్యక్షుడిగా పనిచేశారు. 1989–94 పంచాయతీ ఎన్నికల్లో పప్పనపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా చెన్నక్రిష్ణారెడ్డి ఏకగ్రీవ ఎన్నికయ్యారు. పంచాయతీ ప్రజలు ఏక నాయకత్వం కోరుకున్నారు. వనిపెంట ఫిర్కాలో కాంగ్రెస్ నాయకుడిగా చెన్నక్రిష్ణారెడ్డి పేరు ప్రఖ్యాత్యలు సంపాదించుకున్నారు. పంచాయతీ సర్పంచ్‌లుగా రాయప్ప, మూలె ప్రభావతమ్మ విజయం సాధించడంలో చెన్నక్రిష్ణారెడ్డి సహకారం మరువలేనిది. అయిదేళ్ల సర్పంచ్, ఉపమండలాధ్యక్షుడి పదవీకాలంలో పంచాయతీ పరిధిలో పలు సమస్యలకు శాశ్విత పరిష్కారం చూపారు. మంచినీటి సమస్య పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత నిచ్చారు. 3కి.మీ పైపులైను ఏర్పాటుచేయడంతో పాటు.. పంచాయతీలోని అన్ని గ్రామాలకు మంచినీటిని అందించేందుకు మంచినీటి పథకం తమ హాయాంలో నిర్మించారు. పప్పనపల్లె–వనిపెంట రోడ్డు ఏర్పాటుకు పునాది వేశారు. గ్రామంలోకి రాకపోకలు సాగించేందుకు రోడ్డు మార్గం కల్పించారు. విద్య అమలులో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఉపాధ్యాయులను అధిక సంఖ్యలో ఏర్పాటు చేయించి.. పాఠశాల సమస్యలు పరిష్కరించారు. భవనాలు నిర్మించారు.

పేరు: మూలె చెన్నక్రిష్ణారెడ్డి
విద్యార్హతలు: పదవతరగతి
తల్లిదండ్రులు: చెన్నారెడ్డి, లక్షుమ్మ
కుమార్తెలు: శరత్ చంద్రికాదేవి, శ్రీదేవి, స్వర్ణలత, కృష్ణజోత్స్న
గ్రామం: పప్పనపల్లె
పంచాయతీ: పప్పనపల్లె
మండలం: మైదుకూరు
పదవులు: ఏకగ్రీవ సర్పంచ్(1989–94), ఉపమండలాధ్యక్షుడు



1989-94 మండల పాలకవర్గంలో చెన్నక్రిష్ణారెడ్డి



ప్రారంభోత్సవ కార్యక్రమంలో డీఎల్‌తో ..



పప్పనపల్లె గ్రామం





చెన్నక్రిష్ణారెడ్డి కుటుంబ సభ్యులు

## మండలాధ్యక్షుడు

# యాపరాల వెంకటసుబ్బారెడ్డి



పేరు: యావరాల వెంకట సుబ్బారెడ్డి
తల్లిదండ్రులు: ఓబుల్‌రెడ్డి, వీరమ్మ
భార్య: వీరమ్మ
కుమార్తెలు: తనూజ, చంద్రిక
కుమారుడు: నవీన్‌కుమార్‌రెడ్డి
గ్రామం: సోమాపురం
మండలం: చాపాడు మండలం
పదవులు: మండలాధ్యక్షుడు (1996-2000)

యాపరాల కుటుంబంకు రాజకీయ నేపథ్యం ఉంది. సుబ్బారెడ్డి తండ్రి గతంలోనే రాజకీయాల్లో కొనసాగేవారు. 1989లో వెంకటసుబ్బారెడ్డి రాజకీయంగా ముందుకు వచ్చారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డికి అనుచరుడిగా పేరు ప్రతిష్ఠలు పొందారు. సోమాపురం పంచాయతీ సర్పంచ్‌గా పనిచేసిన పాలూరి వెంకటసుబ్బమ్మ, ఎంపీటీసీ పాచింటేటి విజయం వెనుక వెంకటసుబ్బారెడ్డి కృషి ఉంది. 1995లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సోమాపురం ఎంపీటీసీగా వెంకటసుబ్బారెడ్డి పోటీచేశారు. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి వేరేవారిని నియమించడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల అభ్యర్థులపై ఘనవిజయం సాధించారు. ప్రాదేశిక నియోజకవర్గం పరిధిలోని గ్రామాల్లో వెంకటసుబ్బారెడ్డికి జనాభిమానం వెల్లువెత్తింది. పార్టీల అభ్యర్థులు సైతం ఖంగుతినాల్సి వచ్చింది. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరిగిన ఎంపీటీసీలో వెంకటసుబ్బారెడ్డి విజయం సాధించడంతో వారిపట్ల ప్రజల్లో ఉన్న అభిమానం ఏపాటితో నిర్ధారణ అయింది. మండలంలో రెండు పార్టీలకు సరిసమానమైన ఎంపీటీసీలు గెలుపొందారు. దీంతో ఎంపీటీసీగా ఎన్నికైన వెంకటసుబ్బారెడ్డి ఎంతో కీలకమయ్యారు. చివరకు మండలాధ్యక్షపదవి సుబ్బారెడ్డికే వరించింది. నాలుగేళ్లపాటు మండలాధ్యక్షుడిగా పనిచేశారు. మండలాధ్యక్షుడి సుబ్బారెడ్డి అధికారం వెనుక మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సహకారం మరువలేనిది. డీఎల్‌రవీంద్రారెడ్డికి వెంకటసుబ్బారెడ్డి బంధువు.

డీఎల్, వరదల సహకారంతో పంచాయతీలోనూ, మండలంలో సుబ్బారెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. సోమాపురం పంచాయతీలోని సిమెంట్ రోడ్లు, నాగాయపల్లె- నెర్రవాడకు రహదారి నిర్మాణం, సోమాపురం- హ.వాడకు రోడ్డు, సోమాపురం- మామిళ్లపల్లె కొత్తపల్లెకి రహదారి, పశువుల ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం, పాఠశాలకు భవనాల వసతి సమకూర్చడం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.



మండలాధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి కుటుంబం



ఎమ్మెల్యే వరదతో వెంకటసుబ్బారెడ్డి

## సర్పంచ్

# కటారి లక్ష్మీదేవి




కటారి లక్ష్మీదేవి
సర్పంచ్

కటారి కుటుంబానికి రాజకీయ పరంగా ఒక ప్రత్యేకత ఉంది. రాజకీయంగా పేరు ప్రతిష్ఠలు పొందిన కుటుంబం వనిపెంట ఫిర్కాలో మంచి పట్టుంది. ఎమ్మెల్యేశెట్టిపల్లె రఘురామిరెడ్డి కుటుంబానికి రాజకీయంగా ఏళ్లతరబడి అండగా నిలుస్తున్నారు. 2006 పంచాయతీ ఎన్నికల్లో వనిపెంట జనరల్ మహిళకు కేటాయించడంతో కటారి నాగేంద్రుడు తన సతీమణిలక్ష్మీదేవిని ఎన్నికల బరిలో నిలిపారు. ప్రజలు అఖండ మెజార్టీతో గెలిపించి సర్పంచ్ పదవిని లక్ష్మీదేవికి అప్పగించారు.. తమ పదవీకాలమంతా ప్రతిపక్షంలో కొనసాగడంతో ప్రజాసమస్యల పరిష్కారంకు అవరోధం ఏర్పడింది. ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు ప్రత్యేక చొరవ చూపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో శుద్ధిజల కేంద్రం ఏర్పాటు చేయడంతో తక్కువ ఖర్చుతో స్వచ్ఛమైన నీటిని ప్రజలు వినియోగించుకునే సువర్ణావకాశం సర్పంచ్ కల్పించారు. పోతిరెడ్డిపల్లెలో శాశ్విత నీటి సమస్యకు పరిష్కారం చేశారు. వనిపెంటలోని పలు వీధుల్లో సీసీరోడ్డులు వేయించారు. డ్రైనేజీ సౌకర్యం కల్పించారు. విద్యాభివృద్ధికి పాటుపడుతూ.. జడ్పీహైస్కూల్, బీసీ గురుకుల పాఠశాలలో పదవతరగతిలో ప్రతిభ కనపరిచే విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి ఏడాది రూ.1,500లు అందజేస్తూ ప్రోత్సహిస్తున్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కటారి వీరన్న, కటారి నాగ సహకారంతో పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించగలిగారు.

**పేరు: కటారి లక్ష్మీదేవి**
**భర్త: నాగేంద్రుడు(నాగ)**
**మామ: కటారి వీరన్న**
**అత్త: నరసమ్మ**
**కుమార్తెలు: సింధుప్రియ, మధుమిత, నమిత**
**కుమారుడు: వీర షణ్ముక**
**పంచాయతీ: వనిపెంట**
**మండలం: మైదుకూరు**
**పదవులు: పంచాయతీ సర్పంచ్(2006-2011)**







మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డితో సర్పంచ్ ఇరగంరెడ్డి వీరారెడ్డి

# సర్పంచ్ ఇరగంరెడ్డి వీరారెడ్డి

ఇరగంరెడ్డి వీరారెడ్డిది రాజకీయ కుటుంబం. గత 30ఏళ్లకుపైగా రాజకీయం నెరుపుతున్నారు. మండలంలోనూ, తమ స్వంత పంచాయతీలోనూ రాజకీయంగా సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. పుల్లూరు పంచాయతీలో రాజకీయంగా తమదే పైచేయి అని నిరూపించుకుని రుజువుచేసుకుంటున్నారు. 1980 నుండి జరుగుతున్న ప్రతి పంచాయతీ ఎన్నికల్లో విజయం హస్తగతం చేసుకుంటున్నారు. రిజర్వేషన్ల ఫలితంగా తమ కుటుంబానికి పోటీ చేసే అర్హత కోల్పోయినప్పటికీ.. ఎన్నికల్లో తమ వర్గీయుడినే నిలబెట్టి గెలిపించుకునే రాజకీయ చతురత వీరారెడ్డి కుటుంబానిది. రెండు దఫాలుగా సర్పంచ్‌గా వీరారెడ్డి పనిచేశారు. మున్నీర్ అహమ్మద్ ఏకగ్రీవ సర్పంచ్‌గా ఎన్నికయ్యారంటే వీరారెడ్డి కృషి ఉంది. పుల్లూరు పంచాయతీ సర్పంచ్‌గా ఏసురత్నం, పూల తాహరున్నీషాలను సర్పంచ్‌గా గెలిపించుకుని పంచాయతీ అభివృద్ధికి వీరారెడ్డి శక్తివంచన లేకుండా కృషి చేశారు. తమ కుమారుడైన నాగేశ్వరరెడ్డిని రాజకీయంగా ఎదిగేందుకు వీరారెడ్డి హస్తం అందిస్తున్నారు. డీఎల్ అనుచరుడిగా వీరారెడ్డి రాజకీయంగా ప్రత్యేకతను సంతరింప చేసుకున్నారు.



ముస్లీం మైనార్టీలతో సత్కారం

## వీరారెడ్డి సతీమణి లక్ష్మీదేవమ్మ సర్పంచ్

2006-11 వరకు పుల్లూరు పంచాయతీ సర్పంచ్‌గా వీరారెడ్డి సతీమణి లక్ష్మీదేవమ్మ పనిచేశారు. 30ఏళ్ల కాలంలో వీరారెడ్డి కుటుంబం 18 ఏళ్లకుపైగా అధికారంలో కొనసాగింది. రిజర్వేషన్ల ఫలితంగా పూర్తి కాలంలో పంచాయతీ సర్పంచ్‌గా కొనసాగే అవకాశం ఆకుటుంబానికి దక్కడం లేదు. ప్రజాభిమానంలో ఆకుటుంబందే పంచాయతీలో రాజకీయ బలం.

పేరు: ఇరగంరెడ్డి వీరారెడ్డి
తల్లిదండ్రులు: వీరారెడ్డి, పుల్లమ్మ
భార్య: లక్ష్మీదేవమ్మ (సర్పంచ్)
కుమారులు: నాగేశ్వరరెడ్డి, శివారెడ్డి
కుమార్తెలు: నాగేశ్వరమ్మ, కీ.శే నాగసులోచన, విజయ
గ్రామం: రహమత్‌ఖాన్‌పల్లె
పంచాయతీ: పుల్లూరు
మండలం: ఖాజీపేట
పదవులు: సర్పంచ్
(1981-86)(1995-2000)

## ప్రజాసేవలో..

డీఎల్ రవీంద్రారెడ్డి అండదండలతో పంచాయతీలో పలు అభివృద్ధిపనులు చేపట్టారు. పుల్లూరు మాదిగ, మాలవాడలో, రహమత్‌ఖాన్‌పల్లె, పూసలకొట్టాలు, కొత్తపత్తూరు, సర్వంఖాన్‌పేట, కోటంగురువాయిపల్లె, అంజనేయకొట్టాలు గ్రామాల్లో పలు అభివృద్ధిపనులు చేపట్టి ప్రజాభిమానం చూరగొన్నారు.




పుల్లూరు గ్రామ సచివాలయంను నిర్మించిన ఇరగంరెడ్డి వీరారెడ్డి



డీఎల్‌తో ప్రారంభోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవమ్మ

## సర్పంచ్

# అమ్మిరెడ్డి నరసింహారెడ్డి



అమ్మిరెడ్డి నరసింహారెడ్డి
సర్పంచ్

పేరు: అమ్మిరెడ్డి నరసింహారెడ్డి
తల్లిదండ్రులు: కీ.శే సంజీవయ్య, కీ.శే వెంకటమ్మ
భార్య: నడిపి సుబ్బమ్మ
కుమారుడు: లక్ష్మి నరసింహారెడ్డి
కోడలు: నాగేశ్వరి( సర్పంచ్)
కుమార్తెలు: సంజమ్మ, లక్ష్మీదేవి, భాగ్యమ్మ, మల్లేశ్వరి,
సుమిత్రమ్మ, జగదీశ్వరి, ప్రశాంతి
పదవులు: 13.5 ఏళ్లు సర్పంచ్ (1989–94, 2000–2006,
2006–09)



సర్పంచ్
అమ్మిరెడ్డి నాగేశ్వరి
( నరసింహారెడ్డి కోడలు)

దయాంఖాన్‌పల్లె పంచాయతీ సర్పంచ్‌గా నరసింహారెడ్డి 18ఏళ్లు పనిచేశారు. ఏకగ్రీవ సర్పంచ్ పదవిని ప్రజలు కట్టబెట్టారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపడం .. ప్రజా సమస్యలను తమ సమస్యలుగా భావించి నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తి నరసింహారెడ్డి. పంచాయతీని ప్రగతి పథంలో నడిపించడం వల్ల అనేక మార్లు సర్పంచ్ పదవుకి ఎన్నికయ్యారు. గ్రామ పంచాయతీ సచివాలయం నిర్మాణంకు నరసింహారెడ్డి భార్య నడిపి సుబ్బమ్మ స్థలం ఉచితం గా అందజేసి నిర్మాణంకు సహకారం అందించారు. మంచినీటి పథక ట్యాంకుల నిర్మాణంకు నరసింహారెడ్డి ఉచితంగా స్థలం ఇచ్చి తమ దాతృత్వంను చాటుకున్నారు. ప్రజా సంక్షేమ పథకాల అమలు విషయంలో తమ వంతు సహాయ సహకారం అందిస్తూనే.. మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి, అరవింద సంజీవరెడ్డి అండదండలతో ప్రజల హృదయాల్లో సుస్థిరం స్థానం సంపాదించారు. పంచాయతీ పరిధిలోని నడింపల్లె, ముత్తరాయపల్లె హరిజనవాడల్లో అంగన్‌వాడీ భవనాలు, అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించారు. డీఎల్ రవీంద్రారెడ్డికి మంచి అనుచరుడిగా, బంధువుగా రాజకీయాలు నడుపుతున్నారు. పంచాయతీలోనూ, మండలంలోనూ మంచి పేరు ప్రతిష్టలు పొందగలిగారు.

### నరసింహారెడ్డి కోడలు నాగేశ్వరి సర్పంచ్‌గా ఎన్నిక

2013 పంచాయతీ ఎన్నికల్లో దయాంఖాన్‌పల్లె సర్పంచ్ జనరల్ మహిళకు రిజర్వు కావడంతో నరసింహారెడ్డి తమ కోడలు నాగేశ్వరిని ఎన్నికల బరిలో దింపారు. గ్రామ ప్రజలు నాగేశ్వరిని ఏకగ్రీవంగా సర్పంచ్‌ను ఎన్నుకున్నారు. పంచాయతీ సర్పంచ్ పదవి నరసింహారెడ్డి కుటుంబానికే దక్కింది. నాలుగు దఫాలుగా అమ్మిరెడ్డి కుటుంబం సర్పంచ్ పదవిని సొంతం చేసుకుని రాజకీయంగా ఉన్నతస్థితి సాధించింది.



నరసింహారెడ్డి కుటుంబం



నరసింహారెడ్డి సహకారంతో
నిర్మించినబడిన నిర్మాణాలు




'రైతు కుటుం
బంకు చెందిన
అన్నపురెడ్డి
శ్రీమన్నారాయణరెడ్డి
మైదుకూరు రైతు సేవా
సహకార సంఘం ఛైర్మన్‌గా
ఎన్నికయ్యారు. ఛైర్మన్ పదవి
జరిగిన ఎన్నికల్లో వారిలోని
సేవాతత్పరతను గుర్తించి రైతు
అండగా నిలిచారు. అఖండ
మెజార్టీతో గెలిపించి ఛైర్మన్ హో
కల్పించారు. మైదుకూరు
మున్సిపాలిటీ పరిధిలోని
చిన్నయ్యగారిపల్లె వీరి
స్వగ్రామం. వైఎస్ఆర్ కాం
గ్రెస్‌పార్టీలో క్రియాశీలకం
గా వ్యవహరిస్తున్నారు.'

విద్యార్థి దశ నుండే శ్రీమన్‌కు సమస్య పట్ల స్పందించడం వారి స్వభావం. బీపి బీఈడీ పూర్తి చేసి ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడి మంచి విద్యను విద్యార్థులకు అందించి భావిపౌరులుగా వారిని తీర్చిదిద్దాలన్నది వారి ఆశయం. దాపాడు మండలంలోని ఆనందాశ్రమ విద్యాలయంలో ఉపాధ్యాయుడుగా పనిచేశారు. ఒకవైపు ఉపాధ్యాయుడుగా విద్యార్థులు బోధన చేస్తూనే.. వ్యవసాయంపై ప్రత్యేక శ్రద్ధ కనపరిచేవారు. విదేశీ ఎగుమతి పంట కేపీ ఉల్లి సాగుపై ఆసక్తి చూపేవారు. 2000 సంవత్సరంలో కేపీ ఉల్లి పంటకు గిట్టుబాటు ధర లేదు. విదేశీ మార్కెట్ ధర రైతుకు అందించాలంటూ మైదుకూరు కేంద్రంగా పెద్ద ఉద్యమం జరిగింది. పోలీసులు రైతులపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు. ఆ ఉద్యమంలో శ్రీమన్నారాయణరెడ్డి కీలక పాత్ర పోషించారు.

## కాంట్రాక్టరుగా పేరు ప్రఖ్యాతలు..

రైతు ఉద్యమం అనంతరం ఉపాధ్యాయ ఉద్యోగంకు భద్రత లేని కారణంగా సివిల్ కాంట్రాక్టు పనులు వైపు అడుగులు వేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ' శ్రీమన్నానారాయణరెడ్డి సివిల్ కాంటాక్టు'పేరుతో పలు అభివృద్ధి పనుల్లో భాగస్వామయారు. ఆర్థికంగా ఎదుగుదల సాధించి హైదరాబాద్ కేంద్రంగా కాంటాక్టు పనులు నిర్వహిస్తున్నారు.


## రాజకీయాల వైపు...

తమ స్వగ్రామంలోని ప్రజలు కోరిక మేరకు.. సామాజిక సేవాతత్పరత కొరకు రాజకీయ ప్రవేశం చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీవైపు ఆకర్షితుదయ్యారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహంను గ్రామంలో నెలకొల్పడంతో కీలక పాత్ర పోషించారు. గ్రామంలో నూతన దేవాలయ నిర్మాణంకు ఇతోధికంగా సాయం అందించారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ తమదైన శైలిలో ప్రత్యేక గుర్తింపు పొందారు. హైదరాబాద్‌లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన దీక్షలో పాల్గొన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్ కొనసాగింపుకు దివంగత వైఎస్ఆర్ సతీమణి, పార్టీ అధ్యక్షురాలు విజయమ్మ చేపట్టిన దీక్షలో కూర్చుని సంఘీభావం ప్రకటించారు. సమైక్యాంధ్ర ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారు.



# సిండికేట్ రైతు సహకార సంఘం ఛైర్మన్

# అన్నపురెడ్డి శ్రీమన్నారాయణరెడ్డి



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఆందోళన కార్యక్రమంలో భాగస్వామ్యులవుతున్నారు. మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి సమైక్య ఆమరణ దీక్షకు సంఘీభావం ప్రకటించారు. దీక్షకు వచ్చిన ఆందోళనకారులు, పార్టీ అభిమానులకు వంటవార్పు చేపట్టి తమ వంతుగా ఆందోళన కొనసాగించారు.

## శ్రీమన్నానారాయణకు రైతన్నలు చేయూత

2009 నుండి శెట్టివారిపల్లె, యల్లంపల్లె చెరువులకు తెలుగుగంగ పథకం నీరు అందలేదు. భూగర్భజలాలు అడుగంటి ఎడారి ఛాయలు అప్రాంతంలో అలుముకున్నాయి. 2012 సంవత్సరంలో తెలుగుగంగ ప్రాజెక్టుకు నీరు అందడంతో.. తమ ప్రాంతంలో నెలకొన్న ఎడారి ఛాయలు నిర్మూలను ప్రత్యేక శ్రద్ధ కనపరిచారు. ఎంతో శ్రమించి సబ్సిడరీ రిజర్వాయర్-1 నుండి శెట్టివారిపల్లె చెరువుకు నీరు నింపడంతో వీరు చూపిన శ్రద్ధ ప్రశంసనీయం. తమ గ్రామాల రైతులు,ప్రజల ఆదరాభిమానాలు పొందగలిగారు. తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరింప చేసుకున్నారు. అటు రాజకీయం.. ఇటు సేవాతత్పరతను రెండు కళ్లుగా భావిస్తూ అందరి హృదయాల్లో సుస్థిర స్థానం పొందగలిగారు. రైతుల అభిమానం చూరగొన్న శ్రీమన్‌ను మైదుకూరు రైతు సేవా సహకారం సంఘం ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పక్షాన పోటీ చేయించారు. అందరూ అంచనాలను తల్లకిందులు చేస్తూ విజయం సాధించారు. ఛైర్మన్ గిరి బాధ్యతలను చేపట్టారు. సహకార సంఘ సొసైటీ ద్వారా రైతులకు ఉత్తమ సేవలు అందించేందుకు బృహత్తర ప్రణాళిక అమలు చేస్తూ బాసటగా నిలుస్తున్నారు.రైతులు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ రాజకీయంగా ఉన్నతస్థితికి చేరుకుంటున్నారు.

పేరు: అన్నపురెడ్డి శ్రీమన్నారాయణరెడ్డి
తల్లిదండ్రులు: కీ.శే తిమ్మారెడ్డి, నంబిమ్మ
అక్కా చెల్లెలు: రమణమ్మ, పద్మావతి, జయభారతి, సావిత్రి
తమ్ముళ్లు: ప్రతాప్‌రెడ్డి, రాజేంద్ర ప్రసాద్
భార్య: శ్రీదేవి
కుమారుడు: అమర్త్యకుమార్‌రెడ్డి
కూతురు: అశ్రీత
గ్రామం: చిన్నయ్యగారిపల్లె




శ్రీమన్‌ను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



విజయోత్సవ వేడుకల్లో వైఎస్ఆర్ సీపీ నాయకులు




సహకార సభ్యులతో ఛైర్మన్ శ్రీమన్ నారాయణరెడ్డి




# తుమ్మల కొండారెడ్డి



తుమ్మల కొండారెడ్డి కుటుంబం రాజకీయంగా పేరు ప్రతిష్ఠలు పొందింది. కొండారెడ్డి తండ్రి సూర్యనారాయణరెడ్డి 1980–87 వరకు గుడిపాడు సర్పంచ్‌గా పనిచేశారు. తర్వాత కాలంలో కొండారెడ్డి సర్పంచ్‌గా ఏకగ్రీవ ఎన్నికయ్యారు. అయిదేళ్ల సర్పంచ్‌గా పనిచేసి పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు చేశారు. గ్రామం లో జడ్పీ హైస్కూల్ అభ్యున్నతికి పాటుపడ్డారు. మంచినీటి పథకం ద్వారా ప్రజలకు సక్రమ మంచినీటి సరఫరా, విద్య తదితర విషయాల్లో ప్రత్యేక ప్రాధాన్యత నిస్తూ ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండిపోయారు. రాజకీయ రిజర్వేషన్ల ఫలితంగా తిరిగి సర్పంచ్ పదవికి దూరం కావల్సివచ్చింది. 2013 పంచాయతీ ఎన్నికల్లో పంచాయతీ జనరల్‌కు కేటాయిం చడబడటంతో తెలుగుదేశం పార్టీ అండతో పోటీచేసి తిరిగి సర్పంచ్‌గా అమాహ్యా మెజార్టీతో కొండారెడ్డి ఎన్నికయ్యారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి కొండారెడ్డి కుటుంబం ఆపార్టీలోనే కొనసాగుతోంది. మండల కన్వీనర్‌గా, జిల్లా జాయింట్ సెక్రటరీగా పార్టీ పదవులు నిర్వహించారు. కొండారెడ్డి పంచాయతీలో తమదైన ముద్రను వేసుకుని రాజకీయాలు నెరుపుతున్నారు.







పేరు: తుమ్మల కొండారెడ్డి
తల్లిదండ్రులు: సూర్యనారాయణరెడ్డి
(సర్పంచ్), జయమ్మ
తమ్ముడు: మస్తాన్‌రెడ్డి
చెల్లెలు: రెడ్యం లక్ష్మీ ప్రసన్న
భార్య: స్వరూప
కుమార్తెలు: శ్రీనిజారెడ్డి, సింధూజరెడ్డి
గ్రామం: గుడిపాడు
పంచాయతీ: గుడిపాడు
మండలం: దువ్వూరు
పదవులు: సర్పంచ్
(రెండు పర్యాయాలు)
(1994–2001, 2013లోగెలుపు)

## సర్పంచ్

# కొండా భాస్కర్‌రెడ్డి



సర్పంచ్
కొండా భాస్కర్‌రెడ్డి

కొండాభాస్కర్‌రెడ్డి తల్లిదండ్రుల స్వగ్రామం గుంటూరు జిల్లా అద్దంకి తాలుకా రావినూతల. వీరిది వ్యవసాయ కుటుంబం. భాస్కర్‌రెడ్డి జన్మించక ముందే నెల్లూరు కొట్టాలు గ్రామంలో వారి తల్లిదండ్రులు స్థిర నివాసం ఏర్పరుచుకున్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత భాస్కర్‌రెడ్డి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. పార్టీ మండల రైతు అధ్యక్షులుగా పనిచేశారు. తర్వాత మంత్రివర్యులు డీఎల్ రవీంద్రారెడ్డి రాజకీయంగా అండగా నిలిచారు. కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారు.

### ప్రజాసేవలో..

పంచాయతీ సర్పంచ్ పదవిని శివపురం గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా భాస్కర్‌రెడ్డికి కట్టబెట్టారు. తమ పాలనలో ఖీమలింగాయపల్లె- శివపురం హరిజనవాడకు, అట్లూరు కొత్తపల్లెకు రహదారి సౌకర్యం కల్పించారు. గ్రామాల్లో ప్రజల సౌకర్యార్థం సిమెంట్ రోడ్లు వేయించారు. పంచాయతీలోని శ్రీఆంజనేయ స్వామి మాన్యంను పరిరక్షించగలిగారు. స్వగ్రామంలో ప్రజల సహకారంతో శ్రీరాముల దేవాలయం నిర్మించారు. ప్రజాసేవకే ప్రాధాన్యత నిస్తూ రాజకీయాల్లో కొనసాగారు. సర్పంచ్ పదవితోపాటు శివపురం కోఆపరేటీవ్ సొసైటీగా, సాగునీటి సంఘం ఛైర్మన్‌గా పనిచేశారు.



సర్పంచ్ విమలాదేవి
(భాస్కర్‌రెడ్డి కోడలు)

### కొండా విమలాదేవి

2013 పంచాయతీ ఎన్నికల్లో కొండా భాస్కర్‌రెడ్డి కోడలు విమలాదేవి సర్పంచ్‌గా విజయం సాధించారు. తమకోడలు విజయం సాధించడం వెనుక భాస్కర్‌రెడ్డి ఉండిపోయారు. పంచాయతీ ప్రజలు మరోసారి కొండా కుటుంబానికి అండగానిలిచి విమలాదేవిని గెలిపించారు. కొండా భాస్కర్‌రెడ్డి పంచాయతీలోనే కాకుండా.. మండలంలోనూ పేరు ప్రతిష్టలు పొందారు.

పేరు : కొండా భాస్కర్‌రెడ్డి
తల్లిదండ్రులు: వీరారెడ్డి, పిచ్చమ్మ
భార్య: రెడ్డెమ్మ
కుమారులు: అనిల్‌కుమార్‌రెడ్డి
జగన్‌మోహన్‌రెడ్డి
సునీల్‌కుమార్‌రెడ్డి
గ్రామం: నెల్లూరు కొట్టాలు

పంచాయతీ :శివపురం
మండలం: మైదుకూరు
పదవులు: ఏకగ్రీవ సర్పంచ్‌గా ఎన్నిక(1983–83), శివపురం కోఆపరేటివ్ సొసైటీ(ఏకగ్రీవం), శివపురం సాగునీటి సంఘం ఛైర్మన్(2005–07)



భాస్కర్‌రెడ్డి ఇంటి వద్ద నిర్మించిన దేవాలయం



కుటుంబ సభ్యులతో భాస్కర్‌రెడ్డి



గల్లా నరసింహారెడ్డి
సర్పంచ్

సర్పంచ్

# గల్లా నరసింహారెడ్డి

**గల్లా** నరసింహారెడ్డిది వ్యవసాయ కుటుంబం. రాజకీయంగా పేరు ప్రతిష్ఠలు పొందారు. మొదట మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి వర్గీయుడిగా పనిచేసి.. 2003నుండి ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కుటుంబానికి విధేయుడుగా పనిచేస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ ప్రవేశం చేసి సర్పంచ్‌గా విజయం సాధించారు. తర్వాత సర్పంచ్‌గా పోటీ చేసే అవకాశం ఉన్నప్పటికీ తమ మిత్రుడు అన్నలూరు చంద్ర ఓబుల్‌రెడ్డి కుటుంబానికి అభ్యర్థిత్వంను త్యాగం చేశారు. అన్నలూరు సర్పంచులైన శ్రీనాగమోహన్, లింగందిన్నె జయమ్మ, మాచిరెడ్డి వెంకట్రామిరెడ్డిల విజయంకు అండగా నిలిచారు. పంచాయతీలోనూ, మండలంలోనూ రాజకీయ గుర్తింపుతోపాటు పేరు ప్రతిష్ఠలు పొందారు. శివపురం సాగునీటి సంఘ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

## ప్రజాసేవలో

సర్పంచ్‌గా పంచాయతీలో పలు అభివృద్ధికార్యక్రమాలు చేపట్టారు. పుల్లయ్యస్వామి సత్రం నుండి అన్నలూరుకు రోడ్డు సౌకర్యం కల్పించారు. గల్లవాండ్లపల్లె, సోమయాజులపల్లె, అన్నలూరు గ్రామాల్లో విద్యాభివృద్ధికి పాఠశాలల ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ కనపరిచారు. తమ స్వగ్రామంలో రాళ్లతో వీధిరోడ్డు నిర్మింపచేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యలపై స్పందించే గుణం నరసింహారెడ్డిది. రఘురామిరెడ్డి వెంటే రాజకీయాల్లో కొనసాగుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీలో క్రియాశీలకంగా మెలుగుతున్నారు.

పేరు: గల్లా నరసింహారెడ్డి
తల్లిదండ్రులు: గంగిరెడ్డి, సుబ్బమ్మ(కీ.శే)
భార్య: లక్ష్మీదేవి
కుమారులు: మధుసూదన్‌రెడ్డి
నరసింహారెడ్డి
గ్రామం: గల్లవాండ్లపల్లె
పంచాయతీ: అన్నలూరు
మండలం: మైదుకూరు
పదవులు: సర్పంచ్(1981-88), శివపురం నీటి సంఘం అధ్యక్షుడు,
తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు






నరసింహారెడ్డి కుటుంబ సభ్యులు




# నిమ్మకాయల జాఫర్ హుస్సేన్

జాఫర్ హుస్సేన్ వృత్తిరీత్యా నిమ్మకాయల వ్యాపారి. అందుకే నిమ్మకాయల జాఫర్‌గా అందరూ పిలుస్తుంటారు. రాజకీయాలు అంటే ఆసక్తి లేని జాఫర్ 2001లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కోరిక మేరకు పోటీకి సిద్ధపడ్డారు. ప్రజాభిమానం జాఫర్ వైపు ఉండిపోయింది. తెలుగుదేశం పార్టీ మద్దతుతో సర్పంచ్ పోటీలో అనూహ్య విజయం సాధించారు. మూడేళ్లు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, రెండేళ్లు ఎమ్మెల్యే డీఎల్ రవీంద్రారెడ్డి పాలనతో పంచాయతీలో అనేక అభివృద్ధి పనులు చేపట్టి వనిపెంట ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం పొందారు. అయిదేళ్ల కాలంలో రోడ్లు, తాగునీటి సమస్యకు ప్రత్యేక ప్రాధాన్యత నిచ్చారు. వనిపెంటలో మండల పశువైద్యశాలకు స్వంత భవనం సమకూర్చారు. గ్రంథాలయంకు భవన సముదాయం కల్పించారు. పోతిరెడ్డిపల్లెలో సీసీరోడ్డు వేయించారు. వనిపెంటలోని పాపాసాహెబ్‌వీధి, అమీద్‌ఖాన్‌వీధి, మసీదు వీధి, అమ్మభవాని, చెప్పులోళ్ల వీధి, కటారి వీరన్న వీధి, దేవరాజ్ ఇంటి నుండి పాత చాకలోళ్ల వీధి వరకు, బీసీకాలనీలో సీసీ రోడ్లు వేయించారు. ఈ రోడ్లు ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉండిపోయాయి. అంతేకాదు, తాగునీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధకనపరిచారు. ఎస్సీకాలనీ, మరాఠీవీధి, సున్నపుగుంతల యందు బోర్లు ఏర్పాటు చేశారు. రజకులకు దోభీఘాట్ నిర్మించి నీటి వసతి కల్పించారు. తమ అయిదేళ్ల పదవీకాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ప్రజాభిమానం చూరగొన్నారు.

పేరు: అల్లీమియ్యాగారి జాఫర్ హుస్సేన్(నిమ్మకాయల)
విద్యార్హతలు: డిగ్రీ
పుట్టిన తేది: 02-03-1957
తల్లిదండ్రులు: ఖాదర్‌సాహెబ్, షాలీంబీ
తమ్ముడు: షాదక్‌అలీ
కుమారులు: మస్తాన్‌వల్లి, కరీముల్లా
కుమార్తె: కరీమున్నీసా
పంచాయతీ: వనిపెంట
మండలం: మైదుకూరు
పదవులు: సర్పంచ్(2001-06)


వనిపెంటలో సీసీ రోడ్ల నిర్మాణం


సర్పంచ్‌గా ఎన్నికైన విజయోత్సవంలో..


http://win10.io

## సర్పంచ్

# నక్కానాగిరెడ్డి


కీ.శే నక్కా నాగిరెడ్డి
సర్పంచ్

**తు**వ్వపల్లె, యస్.యర్రబల్లి ఒకే పంచాయతీ పరిధిలో ఉండేవి. నక్కానాగిరెడ్డి ఆపంచాయతీకి 1988లో ఏకగ్రీవ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. వృత్తిరీత్యా వ్యవసాయధారుడైన నాగిరెడ్డి రాజకీయంగా ఎదిగారు. ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి వర్గీయుడుగా కొనసాగారు. తెలుగుదేశం పార్టీకి పనిచేశారు. నంద్యాలంపేట పిర్కాలో మంచి పేరు సాధించారు. పంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైన నాగిరెడ్డికి పట్టుభద్రుడైన తమ మొదటి కుమారుడు నాగిరెడ్డి సహకారం మరువలేనిది. అన్నీ తానై చూసుకుం టూ పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. తువ్వపల్లెలో గ్రామసచివాలయం, పాఠశాల భవనాలు, కట్టకిందపల్లెలో మెటల్‌రోడ్డు, జాండ్లవరం లో పశువుల ఆస్పత్రి, కట్టకిందపల్లెలో బందపరుపు, జాండ్లవరం, ఐనవాపురం గ్రామాలకు శాశ్విత రోడ్డు సౌకర్యం కల్పించేందుకు తారురోడ్డు నిర్మాణం చేపట్టారు. జన్మభూమి పథకం కింద పంచాయతీలోని ప్రతి గ్రామంలో ప్రజల భాగస్వామ్యం కింద సీమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టారు. సర్పంచ్‌గా పనిచేసిన నక్కానాగిరెడ్డి 2000 నవంబరు 1న మృతి చెందారు. వారి మరణంతో తువ్వపల్లె పంచాయతీలో నాగిరెడ్డి వారసుడిగా నాగిరెడ్డి రాజకీయంలో కొనసాగుతూ వివిధ అభివృద్ధిపథకాలు చేపడుతున్నారు. తెలుగుదేశం పార్టీని వీడి మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డిని బలపరస్తూ నాగిరెడ్డి కాంగ్రెస్‌పార్టీలో కొనసాగారు. కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో మంచినీటి సమస్య, దళితవాడల్లో రోడ్ల నిర్మాణం, పాఠశాల, అంగన్‌వాడీ భవనాల నిర్మాణంలో నాగిరెడ్డి పాత్ర ఉంది.


నక్కా నాగిరెడ్డి
(నాగిరెడ్డి కుమారుడు)

పేరు: నక్కానాగిరెడ్డి
తల్లిదండ్రులు: నాగిరెడ్డి, నాగమ్మ(కీ.శే)
కుమారులు: నాగిరెడ్డి, సుబ్బిరెడ్డి
కుమార్తెలు: నాగలక్షుమ్మ, నాగేశ్వరమ్మ, సునిత, పద్మావతి, మంజుల
గ్రామం: కట్టకిందపల్లె
పంచాయతీ: తువ్వపల్లె
మండలం: మైదుకూరు
పదవులు: ఏకగ్రీవ సర్పంచ్ (1988–95)
మరణం: 2000 నవంబరు 1

తువ్వపల్లెలో మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తున్న డీఎల్ రవీంద్రారెడ్డి



సర్పంచ్‌గా ఎన్నికైన వెంకటసుబ్బయ్య

## సర్పంచ్

# చీకిరి వెంకటసుబ్బయ్య

2006లో జరిగిన పంచాయతీ ఎన్నికల సందర్భంగా చీకిరి వెంకటసుబ్బయ్య రాజకీయ రంగప్రవేశం చేశారు. పంచాయతీ ప్రజల కోరిక మేరకు సర్పంచ్ ఎన్నికల్లో నిలబడ్డారు. ప్రజాభిమానం చూరగొని ఎన్నికల్లో విజయం సాధించి సర్పంచ్ గిరిని ఎట్టకేలకు పొందగలిగారు. అప్పటి నుండి రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ పంచాయతీలోనూ, మండలంలోనూ పేరు ప్రఖ్యాతులు పొందారు. వర్గంను ఐలోపేతం చేసుకుంటూనే 2006 నుండి 2011వరకు అయిదేళ్ల సర్పంచ్ పదవిలో కొనసాగారు. 2013లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో తిప్పిరెడ్డిపల్లె ఎస్సీకి రిజర్వు కావడంతో సర్పంచ్‌కు పోటీ చేసే అవకాశం లేకుండా పోయింది. అయినప్పటికీ తెలుగుదేశం పార్టీ మద్దతుతో తమ వర్గీయుడైన తంగేళ్ల వినోద్‌కుమార్‌ను వెంకటసుబ్బయ్య గెలిపించుకుని పంచాయతీలో తమ బలమేమిటో నిరూపించుకున్నారు. తమ పదవీకాలంలో మైదుకూరు- పోరుమామిళ్లరోడ్డు నుండి తిప్పిరెడ్డిపల్లెకు నాబార్డు కింద తారురోడ్డు నిర్మాణంకు కృషి చేశారు. అంగన్‌వాడీ భవన నిర్మాణం చేపట్టారు. పాఠశాలకు ప్రహారిగోడ, గ్రామంలో మెటల్ రోడ్డు వంటి అభివృద్ధి పనులతోపాటు తాగునీటికి ప్రత్యేక ప్రాధాన్యత నిచ్చారు.

పేరు: చీకిరి వెంకటసుబ్బయ్య
పుట్టిన తేది: 02-06-1977
తల్లిదండ్రులు: సుబ్బమ్మ, నడిపి వెంకటయ్య
భార్య: లక్ష్మీదేవి
కుమారులు: వెంకట మురళీకృష్ణ, వెంకటమోహన్ కృష్ణ
అక్కాచెల్లెలు: సుబ్బమ్మ, నడిపి సుబ్బమ్మ, లక్ష్మీదేవి
పదవులు: సర్పంచ్ (2006-11)
పంచాయతీ: తిప్పిరెడ్డిపల్లె
మండలం: మైదుకూరు


వెంకటసుబ్బయ్య సర్పంచ్





ttp://win10.io

సర్పంచ్

# నేట్లపల్లి చిన్న సుబ్బయ్య



నేట్లపల్లి చిన్న సుబ్బయ్య బీసీ వర్గానికి చెందిన నాయకుడు. భాషామోహిద్దీన్, రామలింగనాయుడు, కేశవరెడ్డిల సర్పంచ్ పదవీకాలంలో ఉప సర్పంచ్‌గా పనిచేశారు. భాషా మోహిద్దీన్ జడ్పీ కోఆప్షన్ సభ్యుడిగా నియమితులు కావడంతో 1995-96 కాలంలో చిన్నసుబ్బయ్య నంద్యాలంపేట సర్పంచ్‌గా పనిచేశారు. తమ పదవీ కాలంలో మెటల్‌రోడ్లు, తాగునీరు, విద్యకు ప్రత్యేక ప్రాధ్యానత నిచ్చారు. పెద్దశెట్టిపల్లిలో స్కూల్ భవనం, ఎస్సీ కాలనీలో మెటల్‌రోడ్లు, గంగవరంలో మెటల్‌రోడ్లు నిర్మాణాలతో పాటు తాగునీటి పరిష్కారంకు బోర్లు నిర్మించారు. ఈ ప్రాంతాలో భూగర్భజలాల పరిరక్షణకు కుంటను నిర్మించడంతోపాటు, గోదేరు వంకకు చెక్‌డ్యాంలు నిర్మించి వ్యవసాయాభివృద్ధికి సుబ్బన్న కృషి చేశారు.

## బీసీ నాయకుడు మల్లిఖార్జున

సుబ్బయ్యకు రాజకీయ వారసుడిగా వారి పెద్ద కుమారుడు మల్లిఖార్జున కొనసాగుతూ బీసీ వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎమ్మెల్యే డీఎల్, రఘురామిరెడ్డి, తిరుపాలురెడ్డికి రాజకీయంగా చేయూత నిచ్చారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడుతో సత్సంబంధాలు నెరుపుతున్నారు. పుట్టాసుధాకర్‌యాదవ్‌కు రాజకీయ చేయూత అందిస్తున్నారు. 2013లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో నంద్యాలంపేట పంచాయతీకి తన తల్లి సుబ్బమ్మను నిలబెట్టి ప్రజాభిమానం పొందగలిగారు.

పేరు: నేట్లపల్లి చిన్నసుబ్బయ్య
భార్య: చిన్న సుబ్బమ్మ
కుమారులు: మల్లిఖార్జున, శివశంకర్, రామాంజనేయులు, శివరామక్రిష్ణ
కుమార్తెలు: రామతులశమ్మ, శ్రీదేవి, జయలక్ష్మి
గ్రామం: పెద్దశెట్టిపల్లి
పంచాయతీ: నంద్యాలంపేట
మండలం: మైదుకూరు
పదవులు: సర్పంచ్(1995-96), ముగ్గురు సర్పంచ్‌ల పాలనలో ఉపసర్పంచ పదవులు



చంద్రబాబునాయుడుతో
బీసీ నాయకుడు నేట్లపల్లి మల్లిఖార్జున యాదవ్

# అన్నపురెడ్డి ఉలక్కిరెడ్డి



ఎంపీటీసీ
అన్నపురెడ్డి ఉలక్కిరెడ్డి

ఉలక్కిరెడ్డి అంటే అందరికీ ఒక ప్రత్యేకమైన అభిమానం. ఏ విషయానైనా కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడే స్వభావం. **1996-2001**లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో శెట్టివారిపల్లె మండల ప్రాదేశిక నియోజకవర్గం నుండి ఏకగ్రీవ ఎన్నికయ్యారు. ఎంపీటీసీ హోదాలో ఉలక్కిరెడ్డి పదవికి వన్నె తెచ్చారు. ఎమ్మెల్యే డీఎల్ రవీంద్రారెడ్డికి అనుచరుడిగా మండల పరిపాలనలో తమ ప్రత్యేకతను చాటుకున్నారు. మండల సర్వసభ సమావేశాల్లో ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తూ.. ప్రాదేశిక నియోజకవర్గంలోని శెట్టివారిపల్లె, చిన్నయ్యగారిపల్లె గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలో సీసీ రోడ్లు నిర్మించారు. ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం పొందగలిగారు. ఉలక్కిరెడ్డి మండల సభలో ఉన్నాడంటే ఆదిత్యం సభ నవ్వులతోనే నడిచేది. సామెతలతో కూడిన మాటతీరు ఉలక్కిరెడ్డికి ఒక ప్రత్యేకతను సంతరింప చేసింది. ఉలక్కిరెడ్డి ఎంపీటీసీగా అయిదేళ్లు పనిచేసి శెట్టివారిపల్లె ప్రాదేశిక నియోజకవర్గంను అభివృద్ధిబాటలో పయనింపచేశారు. ఉలక్కిరెడ్డి అకాల మరణం చెందినప్పటి ప్రజల మనిషిగా గుర్తింపు పొందారు. తనదైన జ్ఞాపకాలను ప్రజల మధ్య ఉంచి వెళ్లారు.వీరి కుమారులు వెంకటసుబ్బారెడ్డి, వెంకటసుధాకర్‌రెడ్డిలు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారు.

పేరు: అన్నపురెడ్డి ఉలక్కిరెడ్డి
తల్లిదండ్రులు: చిన్నవెంకటరెడ్డి, సొలమ్మ
అన్నదమ్ములు: కీ.శే వెంకట్రామిరెడ్డి, రామచంద్రారెడ్డి, చిన్న రామిరెడ్డి , కీ.శే లక్ష్మిరెడ్డి
భార్య: లక్ష్మినారాయణమ్మ
కుమారులు: వెంకటశివారెడ్డి (సాఫ్ట్‌వేర్ ఇంజనీరు),
వెంకటసుధాకర్‌రెడ్డి( శ్రీరాం చిట్‌ఫండ్ మేనేజర్)
కూతురు: శివమ్మ
గ్రామం: చిన్నయ్యగారిపల్లె
మండలం: మైదుకూరు



కుటుంబ సభ్యులతో ఉలక్కిరెడ్డి



కుటుంబ సభ్యులతో ఉలక్కిరెడ్డి

# ముడమాల నారాయణరెడ్డి (ఎంఎస్ఆర్)



ఎంఎస్ఆర్
ఎంపీటీసీ

ముడమాల నారాయణరెడ్డిని అందరూ ఎంఎస్ఆర్‌గా పిలుస్తుంటారు. ఎంఎస్ఆర్‌గానే అందరికీ సుపరిచితుడు. నంద్యాలంపేట సర్పంచ్‌గా గతంలో పనిచేసిన ముడమాల శేషారెడ్డికి స్వయాన తమ్ముడు కొడుకు ఎంఎస్ఆర్. వ్యవసాయకుటుంబానికి చెందిన వీరు రాజకీయంగా పనిచేస్తున్నారు. ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి వర్గీయుడుగానే కొనసాగారు. వారికి రాజకీయంగా అండగా నిలిచి గతంలో తెలుగుదేశంపార్టీని, తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీకి నంద్యాలంపేట ఫిర్కాలో బలం పెంచడంలో ఎంఎస్ఆర్‌ది కీలక పాత్ర. 2006లో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పక్షాన పోటీ చేసిన ఎంఎస్ఆర్‌కు ప్రజలు ఘన విజయం అందించారు. తమ అయిదేళ్ల కాలంలో ప్రతిపక్షం లో కొనసాగడం వల్ల అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో అడ్డంకి ఏర్పడింది. తువ్వపల్లె-వరదాయపల్లె రోడ్డు పునరుద్ధరణ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంకు తమవంతు కృషి చేశారు. ఎంపీటీసీగా నేల్లపల్లి సుబ్బరాయుడు, సర్పంచ్‌గా తిరువెంగళయ్య, మహమ్మద్‌బేగం ఎన్నికయ్యేందుకు ఎంఎస్ఆర్ ఎంతో కీలకంగా వ్యవహరించారు. వృత్తి రీత్యా వ్యవసాయధారుడైన ఎంఎస్ఆర్ రాజకీయంగా మంచి పేరుప్రతిష్టలు సంపాదించుకున్నారు.

పేరు: ముడమాల
నారాయణరెడ్డి
తల్లిదండ్రులు: మునల్‌రెడ్డి,
అప్పమ్మ
భార్య: రుక్మిణమ్మ
కుమారుడు: నరసింహారెడ్డి
కుమార్తెలు: లీలావతి
వసుంధర
గ్రామం: వరదాయలపల్లె
మండల ప్రాదేశిక
నియోజకవర్గం: నంద్యాలంపేట
మండలం: మైదుకూరు
పదవులు: మండల ప్రాదేశిక
నియోజకవర్గ సభ్యులు
( ఎంపీటీసీ,







భర్త కేఆర్ సుబ్బిరెడ్డితో ఎంపీటీసీ కుమ్మిత్తి ప్రభావతి

# కుమ్మిత్తి ప్రభావతి

కుమ్మిత్తి ప్రభావతి యర్రబల్లి మండల ప్రాదేశిక నియోజకవర్గం నుండి సభ్యురాలుగా అయిదేళ్ల పదవిలో కొనసాగారు. వీరి భర్త కే ఆర్ సుబ్బిరెడ్డి రాజకీయంగా నాయకత్వం వహిస్తున్నాడు. 2006 నందు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో యస్.యర్రబల్లి మండల ప్రాదేశిక నియోజకవర్గం జనరల్ కింద మహిళలకు కేటాయించబడింది. ప్రాదేశిక నియోజకవర్గ పరిధిలో మంచి పేరు ప్రతిష్ఠలు కల్గిన కుమ్మిత్తి సుబ్బారెడ్డి(కేఆర్) తన సతీమణి ప్రభావతిని ఎన్నికల్లో నిలబెట్టారు. మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి ప్రజల అభీష్టం మేరకు ప్రభావతి అభ్యర్థిత్వంను ఖరారు చేశారు. ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎంపీటీసీ పదవిని ప్రభావతి సాధించుకున్నారు. అధికార కాంగ్రెస్‌పార్టీ పదవిలో ఉండటం వల్ల ఆమె పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల అభిమానం చూరగొన్నారు. సుంకులుగారిపల్లిలో సీమెంటురోడ్డు, మట్టిరోడ్డు, ఉపాధి పథకం కింద కరుణగిరి– ఉప్పుగుంటపల్లె రోడ్డు, యర్రబల్లిలో సీసీరోడ్డు, సుంకులుగారిపల్లె, గంగాయపల్లె, ఉప్పుగుంటపల్లె హరిజనవాడల్లో పాఠశాల భవనాలు, సుంకులుగారిపల్లె– కట్టకిందపల్లెకు రూ. 1.50కోటితో రోడ్డు నిర్మాణం చేపట్టారు. కరువు పరిస్థితుల నేపథ్యంలో ఎంపీటీసీ పరిధిలోని పలు గ్రామాల ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడేవారు. ప్రత్యేక నిధులతో ప్రతి గ్రామంలో మంచినీటి పథకాలు నిర్మించి, బోర్లు ఏర్పాటు చేసి తాగునీటిని అందించి ప్రజల దాహార్తి తీర్చడంలో ఎంపీటీసీ ప్రభావతమ్మ ప్రత్యేక కృషి చేశారు.

పేరు: కుమ్మిత్తి ప్రభావతి
భర్త: సుబ్బిరెడ్డి(కేఆర్)
మామ: కే.శే బాలసుబ్బారెడ్డి
అత్త: బాలమ్మ
కుమార్తెలు: సారికారెడ్డి, స్వజనాశ్రీరెడ్డి
గ్రామం: సుంకులుగారిపల్లె
మండల ప్రాదేశిక నియోకజవర్గం:
యస్.యర్రబల్లె
మండలం: మైదుకూరు
పదవులు: మండల పరిషత్ ప్రాదేశిక
సభ్యులు
( ఎంపీటీసీ, 2006–2011) ఏకగ్రీవం

## కేఆర్‌కు పంచాయతీ సర్పంచ్ పదవి

2013 పంచాయతీ ఎన్నికల్లో యస్.యర్రబల్లి ప్రజలు ఏకగ్రీవం ఎన్నికకే ప్రాధాన్యత చూపారు. ప్రజాభిమానం చూరగొన్న కుమ్మిత్తి సుబ్బిరెడ్డి(కేఆర్) సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేశారు. గ్రామప్రజల సూచన మేరకు ఏకగ్రీవ ఎన్నికకే మొగ్గు చూపారు. కేఆర్‌కు 2016నుండి రెండున్నర ఏళ్ల కాలం పంచాయతీ సర్పంచ్‌గా కొనసాగే విధంగా పెద్ద మనుషుల ఒప్పందం జరిగిపోయింది. కేఆర్ సర్పంచ్ పదవి నిర్వహించనున్నారు.







ttp://win10.io

### ఉర్దూ రాష్ట్ర డైరెక్టర్

# పఠాన్ ఇంతియాజ్‌ఖాన్





నంద్యాలంపేటకు చెందిన ఇంతియాజ్‌ఖాన్ అనతికాలంలోనే రాజకీయ ఎదుగుదల సాధించారు. రాష్ట్ర స్థాయి కార్పొరేషన్‌పదవి చేపట్టారు. కాంగ్రెస్ పార్టీకి పనిచేశారు. ఎమ్మెల్యే డీఎల్‌రవీంద్రారెడ్డి వర్గీయుడిగా కొనసాగుతున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో సఖ్యతగా మెలిగారు. ప్రధానమంత్రి 15సూత్రాల కమిటీ జిల్లా సభ్యులుగా పనిచేస్తున్నారు. రాజశేఖర్‌రెడ్డి పదవీ కాలంలో ఉర్దూఅకాడమి స్టేట్ డైరెక్టర్‌గా అయిదేళ్లు పనిచేసి ముస్లిం మైనార్టీలకు విద్య పరంగా చేయూత నిచ్చారు. ఉచిత కంప్యూటర్ విద్యను అందించారు. మైనార్టీ సెల్ విభాగంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్‌గా పనిచేస్తూ కాంగ్రెస్‌పార్టీకి ముస్లిం మైనార్టీలను దగ్గర చేశారు. ఆవర్గాల్లో పార్టీ క్యాడర్ పెంచారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పలు అభివృద్ధికార్యక్రమాలు చేపట్టారు. మైదుకూరు, రాజంపేట, రాయచోటి, కడప, నెల్లూరు, ఉదయగిరి తదితర ప్రాంతాల్లో ఉర్దూ అకాడమి ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రజా సేవలో భాగంగా డీఎల్ రవీంద్రారెడ్డి జీవీసత్రంలో నెలకొల్పిన అస్పత్రికి తమ సహకారంగా ఉచితంగా స్థలంను ఇంతియాజ్ ఇచ్చి తమ దాతృత్వంను చాటుకున్నారు. నంద్యాలంపేట పంచాయతీలో విద్యాపరంగానూ, వివిధ అభివృద్ధి పథకాలను ప్రజలకు అందించడంలో విశేషకృషి చేశారు.

పేరు: పఠాన్ ఇంతియాజ్‌ఖాన్
విద్యార్హతలు: ఎంఎస్సీ
పుట్టిన తేది: 05-01-1973
తల్లిదండ్రులు: సత్తార్‌ఖాన్, మహబూబ్‌ఖాన్
గ్రామం: నంద్యాలంపేట
మండలం: మైదుకూరు
పదవులు: స్టేట్ బోర్డు ఆఫ్ డైరెక్టర్ ఉర్దూ అకాడమి(2005-2009), ప్రధానమంత్రి 15సూత్రాల కమిటీ జిల్లా సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా కన్వీనర్, నంద్యాలంపేట స్కూల్ కమిటీ ప్రెసిడెంట్

కుటుంబ సభ్యులతో ఇంతియాజ్





కుటుంబ సభ్యులతో ఇంతియాజ్

ttp://win10.io




# అచ్చుకట్ల కరీముల్లా




అచ్చుకట్ల కరీముల్లా ముస్లీం మైనార్టీ నాయకుడు. వీరి స్వగ్రామం మైదుకూరు మండలం అన్నలూరు పంచాయతీలోని చౌటపల్లె. వ్యాపారరీత్యా ఖాజీపేటలో స్థిరనివాసం ఏర్పరచుకున్నారు. పొగాకు వ్యాపారంలో దిట్ట. మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి, మండలాధ్యక్షురాలు డీఎల్ సుభద్రమ్మ సహకారంతో రాజకీయాల్లోకి వచ్చేశారు. 2006 స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల కోఆప్షన్ పదవిని కరీముల్లాకు మండల పాలకవర్గం అనుమతితో డీఎల్ కట్టబెట్టారు. రాజకీయ, పరిపాలన చతురత తదితర విషయాలను పరిగణలోనికి తీసుకుని ఉపమండలాధ్యక్ష పదవిని డీఎల్ అప్పగించారు. డీఎల్ ఇచ్చిన అవకాశంను సద్వినియోగం చేసుకుంటూ పాలన పరంగా మండలంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడంలో విశేష కృషి చేశారు. ముస్లీం మైనార్టీలకు కుట్టుమిషన్లు అందజేయడంలోనూ.. షాదీఖానా నిర్మాణంలోనూ అచ్చుకట్ల కృషి ప్రశంసనీయం. ఖాజీపేటలో 67మంది ముస్లీం మైనార్టీ పేద కుటుంబాలకు ఇంటిస్థలాలు మంజూరులో కరీముల్లా పాత్ర కీలకం.




డీఎల్ రవీంద్రారెడ్డి పేరుతో ఏర్పాటు చేసిన ట్రస్టుకు ఇన్‌చార్జ్‌గా ఉంటూ ఖాజీపేట మండలంతోపాటు నియోజకవర్గంలోని పలు పేదలకు ఆర్థిక సాయం అందించడంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం అందజేయించారు. కు.ని ఆపరేషన్ చేయించుకున్న మహిళలకు ఐంగారు ముక్కుపుడకలు అందించి ప్రోత్సహించారు. అయిదేళ్ల కాలంలో ఉపమండలాధ్యక్షుడిగా కరీముల్లా పలు ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహించి పేరు ప్రతిష్ఠలను అటు మైనార్టీ వర్గాల్లోనూ.. ఇటు మండల ప్రజానీకంలోనూ పేరు ప్రతిష్ఠలు పొందగలిగారు. డీఎల్ సహకారంతో రాజకీయంగా ఉన్నతస్థానానికి చేరుకున్నారు.



ఉప మండలాధ్యక్షుడు
అచ్చుకట్ల కరీముల్లా

పేరు: అచ్చుకట్ల కరీముల్లా
తల్లిదండ్రులు: మాబుసాహెబ్, మాబుచాన్
భార్య: షబానా
కుమార్తె: జెబియా
కుమారుడు: సమీఉల్లా
గ్రామం: ఖాజీపేట
మండలం: ఖాజీపేట
పదవులు: మండల కోఆప్షన్,
ఉపమండలాధ్యక్షుడు(2006-2011)

ttp://win10.io


కీ.శే. దుంపలగట్టు సుబ్బారెడ్డి

# సర్పంచ్
# రెడ్యం సుబ్బారెడ్డి
## (దుంపలగట్టు సుబ్బారెడ్డి)

రెడ్యం సుబ్బారెడ్డి దుంపలగట్టు సుబ్బారెడ్డిగా అందరికి సుపరిచితులు. పంచాయతీలోనూ, మండలంలోనూ రాజకీయ నేతగా కొనసాగారు. 50ఏళ్లుగా వారి కుటుంబం రాజకీయాల్లో ఉండిపోయింది. డీఎల్ రవీంద్రారెడ్డికి మండలంలో ఎదురులేని కాలంలోనూ ఎదురొడ్డి రాజకీయాలు నడిపిన కుటుంబం వారిది. సుబ్బారెడ్డి ఒక దఫా ఏకగ్రీవంగా, పోటీలోనూ సర్పంచ్ పదవిని సొంతం చేసుకున్నారు. తన కుమారుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి 1983 నుండి తెలుగుదేశం పార్టీలో ఉంటూ పార్టీకి విధేయుడుగా పనిచేస్తున్నారు. నియోజకవర్గంలోనూ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఒక ప్రత్యేకతను పొందగలిగారు. మండల టీడీపీ అధ్యక్షుడి నుండి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా పనిచేశారు. దేశం పార్టీ జిల్లా అధికారప్రతినిధిగానూ, రాష్ట్ర తెలుగు యువత ప్రధానకార్యదర్శిగా, జిల్లా ప్రభుత్వాసుపత్రి సలహా మండలి సభ్యుడిగా, రాష్ట్ర ఆర్ఐసీ డైరెక్టర్‌గా పనిచేశారు. రెండవ కుమారుడు రామక్రిష్ణారెడ్డి సర్పంచ్‌గా పనిచేశారు. మూడవ కుమారుడు ఆదినారాయణరెడ్డి టీడీపీ మండల అధ్యక్షుడుగా పనిచేశారు. నాలుగవ కుమారుడు చంద్రశేఖర్‌రెడ్డి చెన్నముక్కపల్లె కేసీ కెనాల్ నీటి సంఘం ఛైర్మన్‌గా, చెముళ్లపల్లె సహకార సంఘం ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. నీటి సంఘం కమిటీలో తమ ప్రతిభతో రాష్ట్ర స్థాయిలో ఆదర్శ నీటి సంఘం అధ్యక్షుడిగా సత్కరింపబడ్డారు. నాలుగవ కోడలు రెడ్యం అరుణాదేవి( చంద్రశేఖర్‌రెడ్డి సతీమణి) 2013 ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. కొన్ని దఫాలు పంచాయతీ సర్పంచ్ పదవులు రిజర్వేషన్ల ఫలితంగా ఈ కుటుంబం పోటీ చేసే అవకాశం లేకపోయినప్పటికీ వారి మద్దతుదారులే సర్పంచ్ పదవులు పొందగలిగారు. ఖాజీపేట మండలంలో రాజకీయంగా ఎంతో పేరు ప్రతిష్టలు రెడ్యం కుటుంబం పొందగలిగింది. డీఎల్ రవీంద్రారెడ్డిని ఎదురొడ్డి రాజకీయాల్లో కొనసాగుతోంది. మండలంలోనే కాకుండా.. నియోజకవర్గస్థాయిలోనూ, జిల్లా స్థాయిలోనూ రెడ్యం కుటుంబంకు ఒక సుస్థిర స్థానం ఉంది. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా ఆకుటుంబం నిత్యం ప్రజాసేవకే అంకితమవుతుంది. 1990లో దుంపలగట్టు సుబ్బారెడ్డి అకాల మరణం చెందడంతో వంశపార్యపరంగా రాజకీయంను రెడ్యం వెంకటసుబ్బారెడ్డి కొనసాగిస్తున్నారు. మిగతా ముగ్గరు కుమారులు కూడా రాజకీయంగా అండదండలు ఇస్తున్నారు.


రెడ్యం అరుణాదేవి

### ప్రజాసేవలో:

దుంపలగట్టు సుబ్బారెడ్డి, వారి కుటుంబ సభ్యులు గ్రామ పంచాయతీ అభివృద్ధికి తోడ్పడ్డారు. పలు శాశ్వితమైన అభివృద్ధి పనులు చేపట్టారు. పంచాయతీలో విద్యుత్ లేని గ్రామాలకు సౌకర్యం కల్పించి చీకటి నుండి విముక్తి కల్పించారు. మంచినీటి సరఫరాకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. మంచినీటి దప్పికలు తీర్చగలిగారు. శాశ్వితంగా మంచినీటి పథకం నిర్మించారు. విద్యను అభివృద్ధి చేసేవిషయంలో రెడ్యం కుటుంబం ముందుండి కృషి చేసింది. పాఠశాల భవన నిర్మాణంకు ఉచితంగా స్థలం ఇచ్చారు. భవనం నిర్మించారు. అంగన్‌వాడీ కేంద్రంకు ఉచితంగా ఆ కుటుంబ స్థలం ఇవ్వడంతో చిన్నారి పిల్లలకు వసతి కల్పించినట్లైంది. కడప-కర్నూలు జాతీయ రహదారి నుండి దుంపలగట్టు గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించారు. 50ఏళ్లుగా రెడ్యం కుటుంబం రాజకీయాలే అరోప్రాణంగా నడుచుకుంటోంది. ప్రజాభిమానం చూరగొంది.

పేరు: రెడ్యం సుబ్బారెడ్డి
తల్లిదండ్రులు: చిన్నగురివిరెడ్డి, బాలమ్మ
భార్య: సూర్యనారాయణమ్మ
కుమారులు: వెంకటసుబ్బారెడ్డి, రామక్రిష్ణారెడ్డి, ఆదినారాయణరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి
పంచాయతీ: దుంపలగట్టు
మండలం: ఖాజీపేట
మరణం: 09-02-1990
పదవులు: సర్పంచ్ (రెండు పర్యాయాలు), దుంపలగట్టు సహకార సంఘం అధ్యక్షుడు, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డైరెక్టర్, డీసీఎంఎస్ డైరెక్టర్, కడప మార్కెట్ యార్డు డైరెక్టర్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్


చంద్రబాబునాయుడుతో రెడ్యం కుటుంబం

ttp://win10.io

# పుట్టా సుధాకర్ యాదవ్



సుధాకర్ యాదవ్ కుమారుడు మహేష్‌కుమార్ పెండ్లి వేడుకల్లో చంద్రబాబు నాయుడు

పుట్టాసుధాకర్ యాదవ్‌కు ఇద్దరు కుమారులు. మహేష్‌కుమార్, రవికుమార్. మహేష్‌కుమార్‌కు తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆర్థికశాఖ మాజీ మంత్రి, మాజీ స్పీకర్ యనమలరామక్రిష్ణుడు కూతురుతో వివాహం చేశారు. చిన్న కుమారుడు రవికుమార్ వైద్యవిద్యను అభ్యసిస్తున్నారు.

**పుట్టాసుధాకర్‌యాదవ్‌కు కాంట్రాక్టు వృత్తే ఆధారం. తనను పేదరికం నుండి బయటకు పడవేసిన ఈవృత్తిని వదులుకోకూడదనేది వారి మనస్తత్వం. 2009లో పీఆర్పీ పార్టీ ఏర్పాటు చేసిన చిరంజీవి తమ పార్టీలోకి రావాలని పుట్టాసుధాకర్‌ను ఆహ్వానించారు. చిరంజీవి ఆహ్వానంను తిరస్కరించి కాంట్రాక్టు వృత్తిలో కొనసాగుతాననని ఘంటాపథంగా సుధాకర్‌యాదవ్ ఆరోజుల్లో చెప్పేశారు. అటు కాంట్రాక్టు.. ఇటు రాజకీయాలు చేయడం వల్ల సంస్థకు నష్టం జరిగే అవకాశం ఉందని భావించి రాజకీయ ఆహ్వానంను సున్నితంగా తిరస్కరించారు.తమ స్వంత గ్రామంలో శ్రీరామాలయం దేవాలయం నిర్మాణం, స్వంత మండలంలోని సిద్దయ్యగారి మఠం వద్ద రూ.80లక్షలు వెచ్చించి శ్రీ కృష్ణదేవాయలయం నిర్మించారు.దేవాలయ నిర్మాణ క్రమంలో సుధాకర్‌యాదవ్ తరచూ బ్రహ్మంగారి మఠం మండలంకు రావడం జరిగేది. ప్రజలతో సత్సంబంధాలు మెరుగుపడ్డాయి. ఇదే క్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు సుధాకర్‌యాదవ్ ఆ పార్టీ కార్యాలయంకు వెళ్లారు.** రాజకీయం గురించి చంద్రబాబు చర్చించారు. పార్టీలోకి ఆహ్వానించారు.

తనకు కొంత సమయం కావాలని చంద్రబాబును సుధాకర్‌యాదవ్ కోరారు. రాజకీయమా? కాంట్రాక్టు వృత్తా? అనే మీమాంస సుధాకర్‌లో ఉండిపోయింది. నేటి తరం రాజకీయంలో పార్టీ నియోకవర్గ ఇన్‌చార్జ్ పదవి ఇస్తామంటే.. పరుగు పరుగున వెళ్లి క్యూ కట్టే రోజులివి. చంద్రబాబు ఆహ్వానించినప్పటికీ రాజకీయ భవితవ్యంపై తన అంతరాత్మను సుధాకర్ యాదవ్ ప్రశ్నించుకున్నారు. ఇందుకు సమయం కూడా ఏడేనిమిది నెలలు పట్టింది. కాంట్రాక్టు వృత్తితో తన కుటుంబసభ్యులు అందరూ రాణించే విధంగా సుధాకర్ తీర్చిదిద్దడం.. సంస్థను ఆర్థికంగా పరిపుష్టి సాధించే విషయంలో విజయం సాధించడంతో ప్రజలకు మేలు చేయడమే ఉత్తమమని తమ అంతరాత్మ ప్రభోదించింది. కాంట్రాక్టు సంస్థ బాధ్యతలు తీసుకునేందుకు తమ పెద్ద కుమారుడు మహేష్, కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. ప్రజాసేవే పరమావధిగా చంద్రబాబు ఆహ్వానం మేరకు 2011 నంవబరు1 (ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం) సందర్భంగా తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాధ్యతలు తీసుకున్నారు. ఈకాలంలోనే తెలుగుదేశం పార్టీని గాడిలో పెట్టగలిగారు. పార్టీ బలంను క్రమేపి పెంచుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మంచి పట్టు సంపాదించారు. పంచాయతీ, సహకార సంఘ ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీలకు ముచ్చెమటలు పట్టించారు. పార్టీ క్యాడర్‌ను విజయ పథం వైపు నడిపిస్తున్నారు. యనమల రామక్రిష్ణుడు వియ్యంకుడు కావడం సుధాకర్ యాదవ్‌కు కలిసొచ్చిన అంశం. పార్టీలో మరింత బలం చేకూరింది.నియోజకవర్గంలో తన కుమారుడు మహేష్‌కుమార్ పెండ్లి చేసి అందరి నోళ్ల తమ పేరు ఉచ్చరించేలా చేసి సుపరిచితులయ్యారు. పార్టీ పిలుపు మేరకు నియోజకవర్గంలో చేపట్టే ఆందోళన కార్యక్రమాలు ఒకింత ఒరవడిని సృష్టిస్తున్నాయి.



## మైదుకూరు రాజకీయ ప్రస్థానం

http://win10.io



ప్రత్యర్థిపార్టీలకు వెంగపుట్టిస్తున్నాయి. సమైక్యాంధ్ర ఉద్యమంలో సుధాకర్ యాదవ్ కీలక పాత్ర పోషించారు. ఏ నాయకుడైనా ఎన్నికలప్పుడే నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి వచ్చే సంస్కృతి ఇక్కడ ఉండేది. సుధాకర్‌యాదవ్ రాజకీయ రంగ ప్రవేశంలో పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. ప్రజాసేవలో ఎక్కువ సమయం గడుపుతూ నిత్యంఅందుబాటులో సుధాకర్ యాదవ్ ఉంటున్నారు. పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉండే విధంగా కార్యాలయం ఏర్పాటు చేశారు. అందరి అంచనాలను తల్లకిందులు చేస్తూ పార్టీని బలోపేతం చేయడంలో ఇప్పటికే సుధాకర్ యాదవ్ విజయం సాధించారని చెప్పవచ్చు. 'ఏ పనిచేసినా అందులో అంకిత భావం ఉంటుందని.. రాజకీయంలోనూ అంకిత భావంతో పనిచేస్తానని.. గెలుపు ప్రజా నిర్ణయమని.. ప్రజాభిమానం తమకు ఉంటుందనే ధీమా పుట్టాసుధాకర్ యాదవ్‌లో వ్యక్తమవుతోంది.

## ప్రజాసేవ

సుధాకర్ యాదవ్ పుట్టిన పల్లె ఫ్లోరైడ్ బాధిత పల్లె. ఫ్లోరైడ్ కారణంగా ఎముకల బలహీనపడి అనారోగ్యంకు గురై తన తండ్రి సుబ్బయ్య మరణం సుధాకర్‌ను కలచివేసింది.' ఫ్లోరైడ్ కారణంగా తన తండ్రిలాగే ఇంకేవరు చనిపోకూడదు. అందుకోసం శుద్ధిచేసిన జలం అందించేందుకు వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలనుకున్నాను. నియోజకవర్గంలో ఫ్లోరైడ్ ఉన్న గ్రామాలను గుర్తించాను. వారందరికీ మంచి నీరు అందించాలనే దృక్పథంను తన తండ్రిద్వారా తెలుసుకున్నానని' సుధాకర్ అంటున్నారు.

బ్రహ్మంగారి మఠం మండలంలోని ఫ్లోరైడ్ గ్రామాలైన కొత్తపల్లె, ముదమాల, పలుగురాళ్లపల్లె, పెద్దిరాజుపల్లె, నందిపల్లె, రేకులకుంట, బంగంరాజుపల్లె కొత్తపల్లె, కొండ్రోరుపల్లె కొత్తపల్లెలో శుద్ధిజల కేంద్రాలను తన స్వంతంగా ఏర్పాటు చేశారు. ఆపల్లెల జనం ఫ్లోరైడ్ నుండి విముక్తిలయ్యారు. మృత్యువాత నుండి కాపాడిన సుధాకర్‌యాదవ్‌ను జనం ప్రశంసిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ తరుపు ప్రాతినిధ్యం వహించిన రాజ్యసభ సభ్యుడి నిధులతో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో రూ.30లక్షలు వెచ్చించి ప్రత్యేక వాటర్ ప్లాంట్లు నెలకొల్పారు. యాదవ్‌ల సౌకర్యార్థం బ్రహ్మంగారి మఠం మండలంలో తమ స్వంత డబ్బులతో రూ.70లక్షలు ఖర్చుచేసి కళ్యాణమండపం నిర్మిస్తున్నారు.

మైదుకూరు మండలంలోని జంగంపల్లె దళితవాడకు సుధాకర్ వెళ్లినప్పుడు ఆదళితవాడలో మొండిగోడలతో ఉన్న దేవాలయం కన్పించింది. మొండిగోడలతో ఉన్న దేవాలయంను అభివృద్ధి చేసుకోవాలని గ్రామస్తులకు సుధాకర్ యాదవ్ సూచించారు. ఏళ్లతరబడి నిర్మాణంకు నోచుకోని దేవాలయంను నిర్మించాలనే ఆలోచన వారికి తట్టింది. రామాలయం కొరకు రూ. లక్ష డబ్బు దళితులకు అందజేశారు. ఆసమయంలో వాళ్ల కళ్లలో ఆనందం సుధాకర్‌ను పరవశింపచేసింది. 'దేవుడికి నీడ కల్పించిన మహానుభావుడవయ్యా నీవు' అంటూ ఆపల్లె దళితులు ఆనందభాష్పాలతో అన్న మాటలు సుధాకర్ చెవిలో ప్రతిధ్వనించాయి. వారి మాటలను ఆచరణలోకి తెచ్చి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో దేవాలయాల నిర్మాణం చేపట్టారు. ఇరవైకి పైగా దేవాలయాలు నిర్మించుకునేందుకు సాయం చేశారు.

పేద జనం సరైన వైద్యం అందక బాధపడుతుంటే వైద్యశిబిరాలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. పరీక్షలు చేయించి వారి జబ్బులు నియంత్రించే చర్యలు సుధాకర్ చేపట్టారు.

పుట్టా సుధాకర్ యాదవ్ కుటుంబం



గ్రామాల్లో మంచినీటి సమస్యకు ప్రాధాన్యతలో భాగంగా రిపేరుకు నోచుకున్న బోరుబావులకు వారే స్వయంగా డబ్బులు ఇచ్చి మరమ్మత్తులు చేయిస్తున్నారు.

ఫ్లోరైడ్ కారణంగా ఎముకల బలహీనపడి అనారోగ్యంకు గురై తన తండ్రి సుబ్బయ్య మరణం సుధాకర్‌ను కలచివేసింది.' ఫ్లోరైడ్ కారణంగా తన తండ్రిలాగే ఇంకేవరు చనిపోకూడదు. అందుకోసం శుద్ధిచేసిన జలం అందించేందుకు వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలనుకున్నాను. నియోజకవర్గంలో ఫ్లోరైడ్ ఉన్న గ్రామాలను గుర్తించాను. వారందరికీ మంచి నీరు అందించాలనే దృక్పథంను తన తండ్రిద్వారా తెలుసుకున్నానని' సుధాకర్ అంటున్నారు.

ఉరుకుల పరుగుల పిల్లకాలువ అటుగా వెళ్తున్న నదిని అడిగిందట.. 'సోదరా! ప్రశాంతంగా, అంత గంభీరంగా ఎలా ప్రవహించగల్గుతున్నావ్'అని.

'నేను ఎక్కడికి వెళ్లాలో నాకు తెలుసు. ఎలా వెళ్లాలో నాకు తెలుసు. ఎక్కడ కలుస్తానో.. ఎందరికి భాగస్వామ్యం అవుతానో కూడా తెలుసు. అందుకే నింపాదితనం తమ్ముడూ!' అని సెలవిచ్చింది నది.

ఆ స్పష్టత సుధాకర్ యాదవ్‌కే సాధ్యం. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో తమ ఇమేజ్‌ను పెంచుకుంటూ ఎందరికో ఫలాలు అందిస్తూ.. పార్టీ శ్రేణులను ఉత్తేజపరుస్తూ.. అందరినీ భాగస్వామ్యులను చేసుకుంటూ ముందుకు వెళ్తుండటం.. ప్రస్తుత రాజకీయాలు సుధాకర్ యాదవ్‌కే సరిపోతాయంటూ మేధావుల, ప్రత్యర్థుల వ్యాఖ్యలు బలపరుస్తున్నాయి. ' రాజకీయం అంటే పదవులే ముఖ్యం కాదు.. ప్రజా సేవ చేయడం ముఖ్యం.. ప్రజాభిమానం సంపాదించిన నాడు పదవులు, అధికారాలు తమకంతట అవే మనల్ని అలంకరిస్తాయని' సుధాకర్ యాదవ్ ముందే పసిగట్టినట్లుంది వారిలో నింపాదితనం చూస్తుంటే.